సాక్షి 24|7
ప్రకాశం
ఆదివారం 13-8-2017
SUNDAY SPECIAL



మా ఊరే బృందావనం

PERSONAL TOUCH

అందరూ వేసవి సెలవులకు ఊటీ, కొడైకెనాల్ వెళ్తుంటారు. నాకు, మా కుటుంబ సభ్యులకు సొంతూరే బృందావనం..ఊటీ..కొడైకెనాల్. రాజకీయం.. సినీ రంగం రెండూ ఒక్కటే. స్వార్థంతో పరుగులు తీయడమే సరిపోతుంది. కానీ నిజమైన బంధాలు..ఆత్మీయ స్నేహాలు ఉన్న మా ఊరంటే ప్రేమ ఎక్కువ. ఊరు బాగుంటే ఎంతో సంతోషంగా ఉంటుంది

అంటున్నారు ప్రముఖ సినీ నటుడు యర్రా గిరిబాబు. ఎన్నో విలక్షణమైన పాత్రలతో ప్రేక్షకులను మెప్పించిన ఆయన స్వగ్రామం జిల్లాలోని కొరిశపాడు మండలం రావినూతల. సొంతూరితో తనకున్న అనుబంధాలను ఆయన 'సాక్షి'తో పంచుకున్నారు. ఆ విశేషాలు 'సండే స్పెషల్'గా మీ కోసం..


రావినూతలలోని గిరిబాబు స్వగృహం

సెంటర్‌స్ప్రెడ్‌లో

బుక్ అయ్యారు


ఒంగోలులోని డ్వామా కార్యాలయం

సాక్షి ఎఫెక్ట్..

- డ్వామా పనులకు ఎం.బుక్‌లో నమోదులు లేవు
- జిల్లాలో నిండుకున్న ఎం.బుక్ నిల్వలు
- హడావిడిగా 4,500 ఎం.బుక్‌లకు ఆర్డర్ ఇచ్చిన పీడీ
- పాత తేదీలతో నమోదు చేసేందుకు కసరత్తు
- 21న జిల్లాలో ఉపాధి పనుల తనిఖీ నిర్వహించనున్న కేంద్ర బృందం

ఒంగోలు సెంట్రల్:

జిల్లా నీటి యాజమాన్య సంస్థలో ఉపాధి హామీ పథకానికి, ఇతర పథకాలకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు పూర్తయినా వాటి వివరాలు ఎం.బుక్‌లలో నమోదు చేయడం లేదు. అసలు జిల్లాలో ఎం.బుక్‌లలో నమోదు చేయడానికి అవి ప్రస్తుతం పూర్తిగా నిండుకున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా

- మిగతా 2లో ▶

ప్రభుత్వం దిగివచ్చింది!

దేవరపల్లి దళితుల భూముల్లో కుంటల పూడ్చివేత

16లో

● సమస్య జటిలం


ఒంగోలులో నీరు లేక అడుగంటిన 2వ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు

- 16లో ▶

టీబీ రోగులకు మందుల్లేవ్!

- నెల రోజులుగా ఎండీఆర్ డోస్ లేక రోగుల అవస్థలు
- బయట మార్కెట్లో నెల మందులు రూ.5 వేలు

కనిగిరి: ఓ వైపు టీబీ, క్షయ వ్యాధుల నివారణపై ప్రచారం, అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వాలు, అధికారులు.. టీబీ బాధిత రోగులకు ఉచితంగా ఇచ్చే మందుల సరఫరా విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ఫలితంగా జిల్లాలో అనేక మంది టీబీ తీవ్రత అధికంగా ఉండే (ఎండీఆర్ డ్రగ్ కోర్సు వాడుతున్న) బాధితులు అల్లాడుతున్నారు. కారణాలు ఏమైనా సుమారు నెల రోజుల నుంచి జిల్లాలో టీబీ ఎండీఆర్ డ్రగ్ పంపిణీ చేయడం లేదు. టీబీ ముదిరిన బాధితులకు ఎండీఆర్ (మల్టీ డ్రగ్ రిజిస్టేన్) కోర్సును వాడుతారు. వీటికి సంబంధించి ప్రతి మూడు నెలలకు ఒకసారి టీబీ యూనిట్‌లో రోగిని పరీక్షించి మందుల మోతాదును నిర్ణయిస్తారు. అందుకనుగుణంగా డ్రగ్ బాక్స్‌ను ఉచితంగా ఇస్తారు. ఆ బాక్స్‌లో కెనామైసిన్ ఇంజక్షన్‌తో పాటు, మూడు రకాల టాబ్లెట్స్ ఉంటాయి. వైద్యుల సలహా మేరకు టీబీ బాధితుడు వాటిని ప్రతిరోజు వాడాల్సి ఉంటుంది.

నెల రోజుల నుంచి ఎండీఆర్ డ్రగ్ కరువు:
జిల్లాలో నెల రోజుల నుంచి ఎండీఆర్ వాక్సిన్ లేనట్లు అధికారులు చెప్తున్నారు. కనిగిరి టీబీ యూనిట్‌లో మూడు వారాలుగా ఎండీఆర్ మందులు ఇవ్వడం లేదు. జిల్లాలో వెయ్యి మందికి పైగా టీబీ రోగులున్నారు. కనిగిరి ఆరు మండలాల్లో 250 మంది వరకు టీబీ రోగులుండగా.. ఎండీఆర్ డోస్ వాడే బాధితులు 15 మంది వరకు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ డోస్‌కు సంబంధించి ఒక నెల టాబ్లెట్‌లు బయట ఖరీదు చేయాలంటే సుమారు రూ.4 నుంచి రూ.5 వేల వరకు చెల్లించాల్సి ఉంటుంది. అంతేగాక ఈ మందులు బయట మార్కెట్‌లో కూడా అరుదుగా దొరుకుతాయని బాధితులు తెలిపారు. దీంతో పేద, మధ్య తరగతి రోగులు ఎండీఆర్ డోస్ కోసం టీబీ యూనిట్‌ల వద్ద ప్రదక్షిణలు చేస్తున్నారు.

మందులు లేనిది వాస్తవమే..
దీనిపై జిల్లా టీబీ యూనిట్ అధికారి సురేష్‌బాబును 'సాక్షి' అడగ్గా ఎండీఆర్ మందులు లేనిది వాస్తవమే నన్నారు. స్టేట్ కార్యాలయంలోనే ముందులేవన్నారు. సోమ, మంగళవారాల్లో జిల్లా కేంద్రానికి మందులు వచ్చే అవకాశం ఉందని చెప్పారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



స్థానిక క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్. చిత్రంలో జేసీ నాగలక్ష్మి, డీఆర్‌ఓ ప్రభాకరరెడ్డి

కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశం

ఒంగోలు టౌన్:

71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వి.వినయ్‌చంద్ ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై శనివారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవానికి సంబంధించి పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రముఖులు, జిల్లా అధికారులు, ప్రజలు కూర్చునేందుకు సజావుగా సీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను ఒక ప్రత్యేక వాహనంలో తీసుకువచ్చి మంచినీరు, స్నాక్స్ అందించి వారిని జాగ్రత్తగా తిరిగి గమ్యస్థానాలకు చేర్చే బాధ్యతలను ప్రత్యేకంగా ఒకరికి అప్పగించాలన్నారు. వేడుకల్లో పాల్గొనే ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు మంచినీరు, స్నాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రతిబింబించేలా ప్రదర్శనశాలలు, ఆకట్టుకునేలా శకటాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రదర్శనశాలల బాధ్యతలను డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్‌కు, శకటాల బాధ్యతలను స్టెప్ సీఈఓకు అప్పగించారు. ప్రొటోకాల్ ప్రకారం అందరికీ ఆహ్వాన పత్రికలు పంపాలన్నారు. వేడుకల సందర్భంగా ఎలాంటి తొక్కిసలాట జరగకుండా చిన్నపిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. లబ్ధిదారులకు యూనిట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. జాతీయ ఐక్యతను చాటిచెప్పేలా సాంస్కృతిక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి, అదనపు ఎస్పీ ఉదయరాణితోపాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాతీయ పతాకాన్ని ఎగురవేయనున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి

స్వాతంత్ర్య దిన వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని రాష్ట్ర పురపాలక శాఖామంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పి.నారాయణ ఎగురవేయనున్నారు. ఈ మేరకు కలెక్టర్ వినయ్‌చంద్ స్వాతంత్ర్య దిన వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. మంత్రి నారాయణ ఈనెల 14వ తేదీ రాత్రి ఒంగోలు వస్తారని, 15వ తేదీ ఉదయం 9గంటలకు స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారన్నారు.

ముగిసిన ఉపాధ్యాయుల కౌన్సెలింగ్

- చివరి రోజు 744 మందికి బదిలీలు

ఒంగోలు : జిల్లాలో ఉపాధ్యాయుల కౌన్సెలింగ్ శనివారం రాత్రితో ముగిసింది. గత నెల 21వ తేదీన ప్రారంభమైన ఉపాధ్యాయుల కౌన్సెలింగ్ అనేక సమస్యలను అధిగవిస్తూ ఎట్టకేలకు భాషా పండితుల పదోన్నతులు, రీకౌన్సెలింగ్ సైతం ముగిసింది. జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల్లో పని చేస్తున్న 395 మంది తెలుగు, 322 మంది హిందీ, ముగ్గురు ఉర్దూ ఉపాధ్యాయులకు శనివారం కౌన్సెలింగ్‌ను నిర్వహించారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహించాల్సిన 12 మంది తెలుగు ఉపాధ్యాయులకు, 9 మంది హిందీ ఉపాధ్యాయులకు, ఇద్దరు ఉర్దూ ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. మొత్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 24 మంది స్థానిక సంస్థల పాఠశాలల్లో 720 మంది వెరసి మొత్తం 740 మంది కౌన్సెలింగ్ ముగిసింది. అయితే రాత్రి 9 గంటలకు హిందీ పండితుల కౌన్సెలింగ్ ముగియగా, తెలుగు పండితులకు మాత్రం అర్ధరాత్రి వరకు నిర్వహించారు. అయితే ఉర్దూ ఉపాధ్యాయులు ఇద్దరికి మాత్రం స్థానాలు లేకపోవడంతో ప్రస్తుతం వారిని డీఈఓ పూల్‌లో ఉంచారు. కౌన్సెలింగ్ ప్రక్రియను కౌన్సెలింగ్ కమిటీ చైర్మన్ అయిన ఈదర హరిబాబు, కన్వీనర్ అయిన జిల్లా విద్యాశాఖాధికారి బి.విజయభాస్కర్ పర్యవేక్షించారు. కౌన్సెలింగ్ అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి బి.విజయభాస్కర్ మాట్లాడుతూ 20 రోజుల పాటు జరిగిన కౌన్సెలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు, ప్రతినిధులకు కృతజ్ఞతలు ప్రకటించారు.

బుక్ అయ్యారు

▶ మొదటి పేజీ తరువాయి

ఉన్న ఈ సమస్యపై 'సాక్షి' మెయిన్ ఎడిషన్‌లో శనివారం కథనం ప్రచురితమవడంతో జిల్లా అధికారుల్లో కదలిక వచ్చింది. హడావుడిగా శనివారం 4,500ల ఎం.బుక్‌ల ప్రింటింగ్‌కు డ్వామా పీడీ ఎన్.పోలప్ప ఉత్తర్వులిచ్చారు. సాధ్యమైనంత త్వరగా కొన్నింటినైనా ప్రింట్ చేసి ఇవ్వాలని కోరినట్లు సమాచారం. వాస్తవానికి మే 30వ తేదీనే పర్చేజ్ కమిటీ సమావేశంలో ఎం.బుక్ ధర ఖరారైనా,అధికారులు రెండు నెలల పాటూ నిర్లక్ష్యం వహించారు.

అసలు ఏమిటీ ఎం.బుక్‌లంటే..
ఎం.బుక్‌లంటే మెజర్‌మెంట్ పుస్తకాలు. ప్రతి గ్రామ పంచాయతీకి నెలకు 5 పుస్తకాలకు పైగా అవసరం ఉంటుంది. డ్వామాలో జరిగే ప్రతి పనిని ఈ పుస్తకాల్లో నమోదు చేయాలి. అనంతరం ఈ పుస్తకాలను అధికారులు పరిశీలించి సక్రమంగా ఉంటే సంతకాలు చేయాలి. అప్పుడే పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు, కూలీలకు చెల్లింపులు ఉంటాయి. అయితే గత కొంత కాలంగా ఇలా జరగడంలేదు. పుస్తకాల్లో నమోదు లేకుండానే చెల్లింపులు జరిగిపోతున్నాయి.

కేంద్ర బృందం పరిశీలనలోనే బట్టబయలు:
జిల్లాలో ఉపాధి హామీ పనులను పరిశీలించేందుకు ఈనెల 21వ తేదీన కేంద్ర బృందం పర్యటించనుంది. అయితే ఇప్పటికే ఉపాధి హామీ కేంద్ర బృందం జూన్, జులై నెలల్లో కర్నూలు జిల్లాలో పర్యటించింది. క్షేత్ర స్థాయి పర్యటనలో బృందం విస్తుపోయింది. పనులకు సంబంధించి గానీ, చెల్లింపులకు గానీ ఎం.బుక్‌లలో ఎటువంటి నమోదు లేకపోవడంతో వీరు కంగుతిన్నట్లు సమాచారం. దీంతో ఈ బృందం గత నెలలో సిఫార్సులతో రాష్ట్రానికి, జిల్లాకు ఉపాధి హామీ నిధులు నిలిచిపోయాయి. నెల రోజులుగా ఉపాది హామీ కింది పని చేస్తున్న కూలీలకు చెల్లింపులు కూడా ఆగాయి. జిల్లాలో దాదాపుగా 1,45,000 మంది కూలీలకు నెల రోజులకు పైగా చెల్లింపులు చేయాలి. దాదాపు కోటి రూపాయలకు పైగా ఉపాధి కూలీలకు కూలీని చెల్లించాల్సి ఉంటుంది. చేసిన పనికి కూలి కూడా రాకపోవడంతో ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బయట పనులకు వెళితే ఏ రోజుకు, ఆరోజు కూలీ ఇస్తారని, ఉపాధి కూలీలో ఇలా జరగకపోవడంతో రోజులు గడవడం లేదని కూలీలంటున్నారు.


తప్పు దిద్దుకునేందుకు పాత తేదీలతో నమోదు:
'సాక్షి'లో శనివారం కథనం రావడంతో రెండో శనివారం అయినా, ఆదివారం అయినా సిబ్బంది సెలవు తీసుకోకుండా రెండు రోజులూ క్షేత్రస్థాయి సిబ్బంది విధులు నిర్వహించాలని డ్వామా అధికారులు ఆదేశించారు. దీంతో క్షేత్ర స్థాయిలో అన్ని మండల కేంద్రాల్లో అధికారులు ఎం.బుక్‌లను అప్పటికప్పుడు తెప్పించి, పాత తేదీలతో నమోదు చేస్తున్నారు. కేంద్ర బృందం పరిశీలనకు వచ్చే సమయం లోపు ప్రతి పనిని ఎం.బుక్‌లో నమోదు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు అధికారులు టెలీ కాన్ఫరెన్సుల ద్వారా పర్యవేక్షిస్తున్నారు. ఏ ఒక్క సిబ్బంది కూడా సెలవులు పెట్టరాదని ఆదేశించారు. సెలవులు పెడితే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తున్నారు.

నీకింత..నాకింత!

మార్కాపురం పట్టణంలో అధికార పార్టీ నాయకులు అందిన కాడికి దండుకుంటున్నారు. అభివృద్ధి పనుల పేరుతో వారికి వారే టెండర్లు ఖరారు చేసుకుంటూ లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పట్టణ ముఖ్య నేత తన ఇష్టానుసారం టెండర్లు ఖరారు చేసుకుంటూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్న ప్రచారం కూడా జరుగుతోంది. పట్టణంలో కోట్ల రూపాయల అభివృద్ధి అభివృద్ధి పనులు జరుగుతున్నా వాటి నాణ్యతపై మాత్ర అధికారులు దృష్టిసారించకపోవడం గమనార్హం.

– మార్కాపురం టౌన్


సీసీ రోడ్డు నిర్మాణానికి ఉపయోగిస్తున్న కంకర


మట్టితో కలిసిన కంకర

- అధికార పార్టీ నాయకుల పనుల పంపిణీ
- అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో రూ.12 కోట్ల పనులు
- అభివృద్ధి పనుల్లో నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్న కాంట్రాక్టర్‌లు
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న ఆయా శాఖల అధికారులు

మార్కాపురం పురపాలక సంఘం పరిధిలో కాంట్రాక్టు పనులు చేయాలంటే మున్సిపల్ ముఖ్య నాయకుని అనుగ్రహం తప్పనిసరి. పురపాలక సంఘం పరిధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, డీప్‌బోర్లు తదితర పనుల కేటాయింపు ప్రహసనంగా మారింది. అధికార పార్టీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వారి కుటుంబ సభ్యులు జన్మభూమి కమిటీ సభ్యుల పేర్లతో టెండర్లు ఖరారు చేసుకుంటున్నారు. అధికార పార్టీ నాయకులు చేస్తున్న పనులను అధికారులు గుడ్డిగా ఆమోదిస్తున్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు ఇస్తున్నారు. ఒకవేళ ప్రశ్నిస్తే తమపై ఎటువంటి చర్యలు తీసుకుంటారోనని అధికారులు వెనుకడుగు వేస్తున్నారు.

పెత్తనమంతా పట్టణ ముఖ్యనేతదే

పట్టణంలో పెత్తనమంతా ముఖ్యనేతదే. పనులు పంచుకుని యథేచ్ఛగా లక్షల రూపాయలు వెనుకేసుకుంటున్నారు. మున్సిపల్ ముఖ్య నాయకుడు బినామీ పేర్లతో నీరు సరఫరా, డీప్‌బోర్లు, పైపు లైన్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులు చేయిస్తున్నట్లు సమాచారం. 70 శాతం పనులు ఆయన, మిగిలిన 30 శాతం పనులు కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు పంచుకుంటున్నారు. కాంట్రాక్టర్ల అవతారమెత్తి అందిన కాడికి దండుకుంటున్నారు. కౌన్సిల్ ముఖ్య నాయకుడు, అధికార పార్టీకి చెందిన కాంట్రాక్టర్లు ఆయన్ను ప్రశ్నించలేక జరుగుతున్న తీరును అధికార పార్టీ నియోజకవర్గ స్థాయి నేత దృష్టికి తీసుకెళ్లి తమ అసమ్మతి వెళ్లగక్కుతున్నారు.

కాంట్రాక్టర్ల మధ్య సయోధ్య

నియోజకవర్గస్థాయి టీడీపీ ముఖ్య నేతకు, మున్సిపల్ ముఖ్య నాయకునికి గతంలో పనుల విషయంలో మన స్పర్థలు ఏర్పడినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో కొందరు నాయకులు రంగంలోకి దిగి కాంట్రాక్టర్ల మధ్య సయోధ్య కుదుర్చినట్లు తెలుస్తోంది. మున్సిపల్ సమావేశంలో ఎటువంటి చర్చ లేకుండా టెండర్లు, బిల్లులను ఆమోదింప చేసుకుంటున్నారు.

ఇవిగో.. అభివృద్ధి పనులు

మార్కాపురం మున్సిపాలిటీకి 2015–16లో స్పెషల్ డెవలప్‌మెంట్ నిధుల కింద 1.25 కోట్లు మంజూరుకాగా 32 పనులతో టెండర్లు పిలిచారు. 20 పనులు పూర్తికాగా 12 పనులు నిర్మాణ దశలో ఉన్నాయి. 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.82 కోట్లతో 10 పనులు పిలువగా 5 పనులు పూర్తికాగా, 5 ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. 2016–17 సంవత్సరానికి అడ్వాన్స్ సీజనల్ గ్రాంట్ (ఏఎస్సీ) రూ.2.40 కోట్లు మంజూరయ్యాయి. వీటితో నీటి సరఫరా, బోర్లు, తదితర నిర్మాణ పనులకు టెండర్లు పిలిచి పనులు నిర్వహించారు. 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.2.72 కోట్లతో 36 పనులకు టెండర్లు పిలిచారు. ఈ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వివిధ అభివృద్ధి పనులు చేశారు. 2017–18 సంవత్సరానికి ఏఎస్సీ గ్రాంట్ రూ.3 కోట్లతో నీటి సరఫరా, నీటి విభాగం అభివృద్ధి పనులు చేపట్టారు. ఎస్సీ సబ్‌ప్లాన్ కింద రూ.1.55 కోట్లు నిధులు మంజూరుకాగా 21 పనులకు అంచనాలు తయారు చేసి టెండర్లు పిలవనున్నట్లు సమాచారం.

జిల్లాలో 7.3 మిల్లీమీటర్ల సగటు వర్షం

ఒంగోలు టౌన్ : జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. శనివారం సగటు వర్షపాతం 7.3 మిల్లీమీటర్లుగా నమోదైంది. ప్రాంతాల వారీగా నమోదైన వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చినగంజాం 71.4, ఒంగోలు 25.6, మద్దిపాడు 31.2, నాగులుప్పలపాడు 5.8, చీమకుర్తి 6.8, కొరిశపాడు 3.2, బల్లికురవ 1.2, సంతమాగులూరు 3.2, మార్టూరు 21.6, యద్దనపూడి 28.0, చీరాల 27.8, వేటపాలెం 9.2, పర్చూరు 5.2, ఇంకొల్లు 13.0, కారంచేడు 3.2, కందుకూరు 11.2, గుడ్లూరు 1.0, కొండపి 7.6, జరుగుమల్లి 1.6, సింగరాయకొండ 40.0, ఉలవపాడు 7.2, లింగసముద్రం 21.2, కనిగిరి 2.4, పొదిలి 2.2, దర్శి 15.6, తాళ్లూరు 7.4, ముండ్లమూరు 3.6, కురిచేడు 8.0, పెద్దారవీడు 1.4, పుల్లలచెరువు 17.6, గిద్దలూరు 1.0, రాచర్ల 1.2, కొమరోలులో 3.2మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఆగస్టులో 107 మిల్లీమీటర్ల సగటు వర్షానికిగాను ఇప్పటి వరకు 69.8 మిల్లీమీటర్లుగా నమోదైంది.

ప్రభుత్వ ఉద్యోగులకు
సెలవుల రద్దు

– భారీ వర్షం హెచ్చరికల నేపథ్యంలో కలెక్టర్ నిర్ణయం

ఒంగోలు టౌన్ :

రుతుపవనాల ప్రభావం కారణంగా జిల్లాలో రానున్న 48 గంటల్లో భారీ వర్షాలు కురవవచ్చని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ వి.వినయ్‌చంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణశాఖ హెచ్చరికల దృష్ట్యా అధికారులు, సిబ్బందికి సెలవులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. కోస్తా తీర ప్రాంత అధికారులతో పాటు అన్ని మండల స్థాయి అధికారులు మండల కేంద్రాల్లో ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కాజ్‌వేలు, లో లెవల్ బ్రిడ్జిల వద్ద పరిస్థితులను గమనించి ప్రయాణాలు కొనసాగించాలని సూచించారు. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ఎప్పటికప్పుడు సమాచారం అందించేందుకు, సాయం పొందేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 1077 లేదా ల్యాండ్ లైన్ నంబర్ 08592 – 281400కు ఫోన్ చేయాలని కలెక్టర్ సూచించారు.

పట్టపగలే వృద్ధురాలిపై ఆగంతకుడి దాడి


క్షతగాత్రురాలిని ఆస్పత్రికి తరలిస్తున్న ఎస్‌ఐ


సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ గుంటుపల్లి

- రెండు బంగారు చైన్లు, మరో రెండు గాజులతో పరారీ
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఒంగోలు డీఎస్పీ గుంటుపల్లి
- వేలిముద్రలు సేకరించిన క్లూస్ టీమ్

చీమకుర్తి : దుస్తుల దుకాణంలో ఉన్న వృద్ధురాలిపై ఓ ఆగంతకుడు దాడి చేసి ఆమె మెడలో ఉన్న రెండు బంగారు గొలుసులు, మరో రెండు గాజులతో పరారయ్యాడు. ఈ సంఘటన పట్టణంలోని మెయిన్ రోడ్డుపై శనివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో జరిగింది. ఎస్‌ఐ జీవీ చౌదరి కథనం ప్రకారం.. చీమకుర్తి బస్టాండ్ సమీపంలో మాజేటి శ్రీనివాసరావు అనే వ్యాపారి నివాసం ఉంటున్నాడు. ఇంటి ముందు భాగంలో ఆయన వస్త్ర దుకాణం నిర్వహిస్తున్నాడు. భర్త గుడికి వెళ్లగా ఆయన భార్య పద్మ (68) ఒక్కరే వస్త్ర దుకాణంలో కూర్చొని ఉంది. ఇంతలో ఓ ఆగంతుకుడు వచ్చి నేరుగా ఆమెపై దాడి చేశాడు. అనంతరం ఆమె మెడలోని రెండు బంగారు గాజులు, రెండు గొలుసులు బలవంతంగా లాక్కొని పరారయ్యాడు. పట్టపగలే నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఆగంతకుడు వచ్చి ధైర్యంగా ఆమెపై దాడి చేసి బంగారం లాక్కెళ్లడంతో స్థానిక వ్యాపారులు భయాందోళన చెందుతున్నారు. స్థానిక పోలీసుల సమాచారం మేరకు ఒంగోలు నుంచి క్లూస్ టీమ్ వచ్చి ఆధారాలు సేకరించింది. అనంతరం సంఘటన స్థలాన్ని ఒంగోలు డీఎస్పీ గుంటుపల్లి శ్రీనివాసరావు పరిశీలించారు. క్షతగాత్రురాలి కుటుంబ సభ్యుల నుంచి ఆయన వివరాలు సేకరించారు. ఆయనతో పాటు ఒంగోలు రూరల్ సీఐ మురళీకృష్ణ, ఎస్‌ఐ జీవీ చౌదరి ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థులను ఉద్యమం వైపు నడిపిన ఘనత ఏఐఎస్‌ఎఫ్‌దే


ఒంగోలు టౌన్ : విద్యార్థులను ఉద్యమం వైపు నడిపిన ఘనత ఏఐఎస్‌ఎఫ్‌కు దక్కుతుందని ఆ సంఘ జిల్లా కన్వీనర్ పరుచూరి కుమారినంద అన్నారు. నాడు స్వాతంత్ర్య పోరాటంలో విద్యార్థులను భాగస్వాములను చేసి, ప్రస్తుతం విద్యా, ఉపాధి అవకాశాల కోసం పోరాడుతోందన్నారు. ఏఐఎస్‌ఎఫ్ 82వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక మల్లయ్య లింగం భవన్ వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బ్రిటీష్ వారిని దేశం నుంచి వెళ్లగొట్టేందుకు విద్యార్థులందరినీ ఒకే తాటిపై నడిపించిన ఘనత ఏఐఎస్‌ఎఫ్‌దన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా విద్య, ఉపాధి వంటి హక్కుల సాధన కోసం పోరాడుతోందని గుర్తు చేశారు. విశాఖ ఉక్కు..ఆంధ్రుల హక్కు అనే నినాదంతో విశాఖపట్నంలోని ఉక్కు ఫ్యాక్టరీని మరో రాష్ట్రానికి తరలిస్తుంటే ఏఐఎస్‌ఎఫ్ విద్యార్థులు తమ ప్రాణాలను అర్పించి ఫ్యాక్టరీని రక్షించుకున్నారని చెప్పారు. అదే స్ఫూర్తితో జిల్లాలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఉద్యమించనున్నట్లు తెలిపారు. గతంలో జిల్లాకు ప్రకటించిన యూనివర్శిటీ, ట్రిపుల్ ఐటీకి వెంటనే నిధులు కేటాయించి నిర్మించాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కో కన్వీనర్ పసుపులేటి పృధ్వీకుమార్ మాట్లాడుతూ ఒంగోలులో ప్రభుత్వ జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ లేకపోవడం పాలకులు, అధికారుల చేతగానితనానికి నిదర్శనమన్నారు. చాలీచాలని మెస్ చార్జీలతో సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులు ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేవరకు పోరాటం సాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు సాంబశివరావు, సురేష్, శ్రీనివాసరావు, దాసు, కార్తీక మల్లీ, పీటర్, నాజర్ పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆకస్మిక ధనలాభం. ప్రముఖులతో పరిచయాలు. సన్మానయోగం. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

వృషభం: పనుల్లో అవాంతరాలు. రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.



మిథునం: దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వస్తు లాభాలు. పాతబాకీలు వసూలవుతాయి. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

సింహం: ఆదాయానికి మించిన ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవచింతన. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కన్య: ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్యభంగం. శ్రమాధిక్యం. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలలో ఒడిదుడుకులు. ఉద్యోగమార్పులు.

తుల: వ్యవహారాలలో విజయం. ఆప్తుల కలయిక. విందువినోదాలు. ఆర్థిక వ్యవహారాలలో పురోగతి. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి.

వృశ్చికం: ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. విలువైన సమాచారం. శుభకార్యాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

మకరం: ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. ఖర్చులు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: కొత్త విషయాలు తెలుస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. విందువినోదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.

మీనం: మిత్రులతో విభేదాలు. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

ఒంగోలు నుంచి వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ సర్వీసుల వివరాలు...

సర్వీస్ నంబర్	డిపో	బస్సు	నుంచి	వరకు	సమయం
5071	నెల్లూరు–1	సూపర్‌లగ్జరీ	చెన్నై	హైదరాబాదు	01.30
5051	నెల్లూరు–1	సూపర్‌లగ్జరీ	చెన్నై	హైదరాబాదు	02.30
5913	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	కూకట్‌పల్లి	08.30
5909	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	జూబ్లీబస్‌స్టేషన్	9.15
5775	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	కూకట్‌పల్లి	10.00
5316	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	ఎంజీబీఎస్	17.00
5773	రాపూరు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	సంగారెడ్డి	19.00
5868	ఒంగోలు	డీలక్స్	ఒంగోలు	బీహెచ్‌ఈఎల్	19.45
5905	కందుకూరు	డీలక్స్	కందుకూరు	సంగారెడ్డి	20.15
5055	నెల్లూరు–1	సూపర్‌లగ్జరీ	నెల్లూరు	హనుమకొండ	20.30
5925	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	బీహెచ్‌ఇఎల్	20.30
5901	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	బీహెచ్‌ఇఎల్	21.00
5053	నెల్లూరు–1	సూపర్‌లగ్జరీ	తిరుపతి	బీహెచ్‌ఇఎల్	21.00
5915	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	బీహెచ్‌ఇఎల్	21.15
5860	కందుకూరు	డీలక్స్	గుడ్లూరు	బీహెచ్‌ఈఎల్	21.15
5979	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	కూకట్‌పల్లి	21.30
5862	కందుకూరు	ఎక్స్‌ప్రెస్	పెదపవని	బీహెచ్‌ఇఎల్	21.40
5927	ఒంగోలు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	నేరేడుమిట్ట	21.45
5057	నెల్లూరు 1	సూపర్‌లగ్జరీ	నెల్లూరు	బీహెచ్‌ఇఎల్	21.45
5987	అద్దంకి	సూపర్‌లగ్జరీ	అద్దంకి	ఏఎస్‌ఆర్ నగర్	22.00
5981	ఒంగోలు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	కూకట్‌పల్లి	22.00
5869	కందుకూరు	సూపర్‌లగ్జరి	కొండాపురం	జీడిమెట్ల	22.00
5067	రాపూరు	సూపర్‌లగ్జరీ	రాపూరు	బీహెచ్‌ఈఎల్	22.00
5858	కందుకూరు	సూపర్‌లగ్జరీ	గుడ్లూరు	నేరేడుమిట్ట	22.15
5993	కందుకూరు	సూపర్‌లగ్జరి	గుడ్లూరు	బీహెచ్‌ఈఎల్	22.15
48306	కందుకూరు	వెన్నెల	కందుకూరు	బీహెచ్‌ఈఎల్	22.45
48603	ఒంగోలు	ఇంద్ర	ఒంగోలు	బిహెచ్‌ఈఎల్	22.30
5907	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	ఒంగోలు	జూబ్లీ బస్‌స్టేషన్	22.30
5921	ఒంగోలు	సూపర్‌లగ్జరీ	కామేపల్లి	బీహెచ్‌ఈఎల్	22.45
48600	ఒంగోలు	ఇంద్ర	ఒంగోలు	బీహెచ్‌ఈఎల్	23.00
5875	కందుకూరు	సూపర్‌లగ్జరి	కొండాపురం	బీహెచ్‌ఈఎల్	23.00
5262	వాకాడు	సూపర్‌లగ్జరి	వాకాడు	బీహెచ్‌ఈఎల్	23.00
5856	కందుకూరు	సూపర్‌లగ్జరి	కందుకూరు	బీహెచ్‌ఈఎల్	23.10
5903	కందుకూరు	గరుడ	కందుకూరు	బీహెచ్‌ఈఎల్	23.30
5063	నెల్లూరు 1	సూపర్‌లగ్జరి	తిరుపతి	బీహెచ్‌ఈఎల్	23.30
5059	నెల్లూరు 1	ఇంద్ర	నెల్లూరు	బీహెచ్‌ఈఎల్	23.45
5291	సూళ్లూరుపేట	సూపర్‌లగ్జరీ	శ్రీహరికోట	బిహెచ్‌ఈఎల్	23.58
5150	వెంకటగిరి	సూపర్‌లగ్జరి	వెంకటగిరి	ఎంజీబీఎస్	23.58
5019	నెల్లూరు–1	గరుడ	చెన్నై	బీహెచ్‌ఈఎల్	23.59
బెంగళూరుకు...					
2637	కాకినాడ	గరుడ ప్లస్	కాకినాడ	బెంగళూరు	1.00
3758	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	బెంగళూరు	9.30
3764	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	బెంగళూరు	14.30
5844	చీరాల	డీలక్స్	చీరాల	బెంగళూరు	15.00
3878	విజయవాడ	సూపర్‌లగ్జరి	విజయవాడ	బెంగళూరు	15.35
3704	మచిలీపట్నం	సూపర్‌లగ్జరి	మచిలీపట్నం	బెంగళూరు	16.40
5995	అద్దంకి	సూపర్‌లగ్జరి	అద్దంకి	బెంగళూరు	18.00
3723	గుడివాడ	సూపర్‌లగ్జరి	గుడివాడ	బెంగళూరు	17.30
4567	చిలకలూరిపేట	సూపర్‌లగ్జరి	గుంటూరు	బెంగళూరు (కెంపిజి)	18.20
4505	నర్సరావుపేట	సూపర్‌లగ్జరి	నర్సరావుపేట	బెంగళూరు	18.30
3959	గుడివాడ	సూపర్‌లగ్జరి	గుడివాడ	బెంగళూరు	18.30
4365	తెనాలి	ఇంద్ర	తెనాలి	బెంగళూరు	19.00
4118	గుంటూరు 1	సూపర్‌లగ్జరి	గుంటూరు 1	బెంగళూరు (మెజిస్టిక్)	19.15
5848	చీరాల	సూపర్‌లగ్జరి	చీరాల	బెంగళూరు	19.30
4021	నూజివీడు	సూపర్‌లగ్జరి	నూజివీడు	బెంగళూరు	19.45
3872	విజయవాడ	గరుడ	విజయవాడ	బెంగళూరు (ఈసిటి)	
20.15					
5935	ఒంగోలు	గరుడ	ఒంగోలు	బెంగళూరు	20.30
4357	తెనాలి	సూపర్‌లగ్జరి	తెనాలి	బెంగళూరు	20.45
3874	విజయవాడ	గరుడ	విజయవాడ	బెంగళూరు	21.16
4019	నూజివీడు	సూపర్‌లగ్జరి	నూజివీడు	బెంగళూరు	21.15
4109	గుంటూరు 1	గరుడ ప్లస్	గుంటూరు 1	బెంగళూరు	21.40
	కెఎస్‌ఆర్‌టీసీ	ఐరావత్	విజయవాడ	బెంగళూరు	21.50
2635	కాకినాడ	గరుడ	కాకినాడ	బెంగళూరు	22.15
చెన్నైకి...					
3872	విజయవాడ	గరుడ	విజయవాడ	చెన్నై	0.45
3475	విశాఖపట్నం	గరుడ	విశాఖపట్నం	చెన్నై	1.30
48608	ఒంగోలు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	చెన్నై	09.15
3727	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	చెన్నై	11.15
5032	నెల్లూరు 1	సూపర్‌లగ్జరి	విజయవాడ	చెన్నై	20.20
5989	అద్దంకి	సూపర్‌లగ్జరి	అద్దంకి	చెన్నై	21.00
48605	ఒంగోలు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	చెన్నై	22.30
4104	గుంటూరు	సూపర్‌లగ్జరి	గుంటూరు	చెన్నై	22.45
4060	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	చెన్నై	23.15
9211	గిద్దలూరు	సూపర్‌లగ్జరి	గిద్దలూరు	చెన్నై	23.35
35115	విజయవాడ	గరుడ	విజయవాడ	చెన్నై	23.45
3473	విశాఖపట్నం	గరుడ	విశాఖపట్నం	చెన్నై	23.55
విశాఖపట్నంకు...					
2925	శ్రీకాకుళం	సూపర్‌లగ్జరి	ఒంగోలు	శ్రీకాకుళం	14.30
9200	కనిగిరి	సూపర్‌లగ్జరి	పామూరు	విశాఖపట్నం	18.30
5021	నెల్లూరు 1	సూపర్‌లగ్జరి	నెల్లూరు	విశాఖపట్నం	19.30
5864	కందుకూరు	సూపర్‌లగ్జరి	కందుకూరు	విశాఖపట్నం	20.15
3474	విశాఖపట్నం	గరుడ	చెన్నై	విశాఖపట్నం	21.00
3482	మధురవాడ	సూపర్‌లగ్జరి	తిరుపతి	విశాఖపట్నం	21.00
5047	నెల్లూరు 1	సూపర్‌లగ్జరి	నెల్లూరు	విశాఖపట్నం	22.00
3476	విశాఖపట్నం	గరుడ	చెన్నై	విశాఖపట్నం	22.45
కడపకు...					
6058	విజయవాడ	ఇంద్ర	విజయవాడ	కడప	0.45
6054	కడప	సూపర్‌లగ్జరి	విజయవాడ	కడప	1.15
2713	కాకినాడ	సూపర్‌లగ్జరి	కాకినాడ	కడప	1.45
5844	చీరాల	డీలక్స్	చీరాల	బెంగుళూరు	15.00
50015	విజయవాడ	ఇంద్ర	విజయవాడ	కడప	22.30
6056	కడప	సూపర్‌లగ్జరి	విజయవాడ	కడప	22.45
6060	కడప	సూపర్‌లగ్జరి	విజయవాడ	కడప	23.30
కర్నూలుకు...					
	కర్నూలు	డీలక్స్	ఒంగోలు	కర్నూలు	6.00
	కర్నూలు	డీలక్స్	ఒంగోలు	కర్నూలు	6.45
	కర్నూలు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	కర్నూలు	7.30
	కర్నూలు	డీలక్స్	ఒంగోలు	కర్నూలు	14.00
95836	కర్నూలు	డీలక్స్	ఒంగోలు	కర్నూలు	20.30
51121	కర్నూలు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	కర్నూలు	21.00
6400	కర్నూలు	డీలక్స్	ఒంగోలు	కర్నూలు	22.00
5854	చీరాల	సూపర్‌లగ్జరి	చీరాల	షాపూర్	16.45

బుల్లితెర


W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పాపే నా ప్రాణం
ఉ.09.30 ప్రియుడు
మ.12.00 ఏప్రిల్ 1 విడుదల
మ.03.00 పెళ్లికాని ప్రసాద్
సా.06.00 ఒసేయ్ రాములమ్మ



మూవీస్ నౌ
ఉ.07.45 అండర్‌డాగ్
ఉ.09.25 ఆక్టోపస్సీ
సా.04.50 ద డార్కెస్ట్ అవర్
సా.06.35 మాన్‌స్టర్ హంట్
రా.09.00 స్పెక్ట్రే



హెచ్‌బీవో
ఉ.07.44 స్పై కిడ్స్ 3డి
ఉ.10.51 ఐరన్ మ్యాన్
మ.01.00 ద అకౌంటెంట్
సా.05.05 ద హ్యాంగోవర్-3
రా.11.22 ఆర్గో



స్టార్ మూవీస్
ఉ.08.36 ఫెంటాస్టిక్ ఫోర్
మ.12.37 అవతార్
మ.03.56 ఇండిపెండెన్స్ డే
రా.09.00 జూటాపియా
రా.11.11 ద హిల్స్ హ్యావ్ ఐస్ 2



మా మూవీస్
ఉ.07.00 విజయం
మ.12.00 రౌడీ అల్లుడు
మ.03.00 నువ్వా నేనా
సా.05.00 పిజ్జా
రా.10.30 మిస్టర్ పెళ్లికొడుకు



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.35 బోల్ రాధా బోల్
ఉ.11.59 బాఘీ
సా.05.57 చెన్నై ఎక్స్‌ప్రెస్
రా.09.00 బెంగాల్ టైగర్

ప్రకాశం వాతావరణం

గరిష్టం : 33.3° | కనిష్టం : 26.1°



నేడు : స్వల్పంగా వర్షం పడవచ్చు, బలమైన గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 34 డిగ్రీలు, కనిష్టం 26 డిగ్రీలు.




రేపు : గాలులు వీయవచ్చు. స్వల్పంగా వర్షం పడవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. కాస్త వేడిగా ఉంటుంది.
గరిష్టం 33 డిగ్రీలు, కనిష్టం 26 డిగ్రీలు.



మంగళవారం : ఒకటి రెండు చోట్ల జల్లులు పడవచ్చు. గాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 33 డిగ్రీలు, కనిష్టం 25 డిగ్రీలు.

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలికి ఉంది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : ఒంగోలు - శ్రీనివాసరావు : 9705347541 ; ఒంగోలు టౌన్ - కిషోర్ : 9705347546 ; ఒంగోలు క్రైం - మాల్యాద్రి : 9951760678 ; ఒంగోలు సెంట్రల్ - సువర్ణరాజు : 9063790999 ; ఒంగోలు టూటౌన్ - ఏడుకొండలు : 9618874024 ; ఒంగోలు అర్బన్ - రామకృష్ణ : 8520084565 ; ఒంగోలు కల్చరల్ - ఎంవీఎస్ శాస్త్రి : 9948409528 ; ఒంగోలు రూరల్ - కరుణాకర్ : 9959590335 ; కొత్తపట్నం - వెంకట్రావు : 9963873908





నిల్చోని అయినా ఇంటికి వెళ్లాల్సిందే..





బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

ఇంటికి పోదాం చలో..చలో



కిటకిటలాడుతున్న ఆర్టీసీ బస్టాండ్



త్వరగా.. ఇంటికి పోదాం

నాలుగు రోజులు వరుసగా సెలవులు రావడంతో విద్యార్థులు, ఉద్యోగులు ఇంటి బాట పట్టారు. రెండో శనివారం, ఆదివారం, కృష్ణాష్టమి, స్వాతంత్ర్య దినోత్సవం వరుసగా రావడంతో అందరూ స్వగ్రామాలకు వెళ్లేందుకు తరలారు. దీంతో ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ కిటకిటలాడింది. అయితే ప్రయాణికులకు సరిపడిన సర్వీసులు లేకపోవడంతో వారంతా ఇబ్బందులు పడ్డారు. సాక్షి, ఒంగోలు

సుందరరావు సేవలు చిరస్మరణీయం



పింగళి సుందరరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాఘవులు

ఒంగోలు కల్చరల్:

విశ్వహిందూ పత్రిక సంపాదకునిగా పింగళి సుందరరావు అందించిన సేవలు శ్లాఘనీయమని విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ కార్యదర్శి యక్కల రాఘవులు అన్నారు. శనివారం ఒంగోలు విచ్చేసిన ఆయన దివంగత సుందరరావు నివాస గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుందరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు తూనుగుంట మల్లికార్జునరావు, ఉపాధ్యక్షుడు జిల్లెళ్లమూడి వెంకటేశ్వర్లు, నేరెళ్ల శ్రీనివాసులు, పసుమర్తి వెంకటేశ్వర్లు, టి. సుధాకర్, రాధామోహన్ గుప్తా, పి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో పదవులు భర్తీ



బి అరుణ

ఒంగోలు అర్బన్ : వైఎస్సార్ సీపీలో పలు పదవులు భర్తీ చేస్తూ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు విడుదల చేసింది. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఒంగోలుకు చెందిన పలువురికి పదవులు కేటాయించారు. యువజన విభాగం రాష్ట్ర సెక్రటరీగా నెరుసుల రామకృష్ణ, జిల్లా జనరల్ సెక్రటరీగా ఎండీ చాన్‌బాష, మహిళా విభాగం జిల్లా జనరల్ సెక్రటరీగా బైరెడ్డి అరుణ, 27వ డివిజన్ అధ్యక్షునిగా రెడ్డి పరమేశ్వరరావులను నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు.

వృద్ధ కళాకారులకు సన్మానం



వృద్ధ కళాకారులను సన్మానిస్తున్న దృశ్యం

ఒంగోలు కల్చరల్: రంగభూమి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌టీఆర్ కళా క్షేత్రంలో శనివారం పౌరాణిక నాటక ప్రదర్శనలు నిర్వహించారు. సత్యహరిశ్చంద్ర, పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి నాటకాల నుంచి పలు ఘట్టాలను కళాకారులు ప్రదర్శించారు. కళల దండోరా ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన క్రైస్తవ భక్తిగీతాల పోటీ విజేతలకు సభలో బహుమతులు అందచేశారు. ఐదుగురు పేద, వృద్ధ కళాకారులకు రూ.2 వేల నగదు, షీల్డులు అందజేసి సత్కరించారు. జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి పొన్నూరు వెంకట శ్రీనివాసులు తెలుగు సాహిత్యంలో హాస్యం అనే అంశంపై ప్రసంగించారు. రంగభూమి కళాకారుల సంఘం అధ్యక్షుడు బేతంశెట్టి హరిబాబు, ధేనువకొండ వెంకట సుబ్బయ్య తదితరులు పర్యవేక్షించారు. పెద్దసంఖ్యలో కళాభిమానులు హాజరయ్యారు.

పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడాలి



కాశీపతికి నివాళులర్పిస్తున్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకులు

ఒంగోలు టౌన్ : పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడటమే ప్రముఖ కవి, విరసం రాష్ట్ర నాయకుడు యాదాటి కాశీపతికి ఇచ్చే నిజమైన నివాళి.. అని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చొప్పర జాలన్న పేర్కొన్నారు. శనివారం స్థానిక మాలా నారాయణస్వామి భవన్‌లో జరిగిన కాశీపతి సంతాపసభలో ఆయన మాట్లాడారు. అనంతపురం జిల్లాలో బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన కాశీపతి జాయింట్ కలెక్టర్ ఉద్యోగాన్ని సైతం విడిచిపెట్టి చంద్రా పుల్లారెడ్డి పిలుపుతో ప్రజా ఉద్యమాలకు అంకితమయ్యారని కొనియాడారు. తన కలం, గళం, పీడిత ప్రజలకే అంకితంచేసి చివరి శ్వాసవరకు పోరాడారని గుర్తు చేశారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణోదయ అంజయ్య మాట్లాడుతూ ఎమర్జన్సీ చీకటి రోజుల్లో ఇందిరా గాంధీకి అనేక మంది భజన చేస్తున్నా కాశీపతి తన కలంతో ఆమె నియంతృత్వాన్ని ఎండగట్టారని చెప్పారు. మాటలతో కాలం వెళ్లబుచ్చకుండా కులాంతర వివాహం చేసుకొని ఇతరులకు ఆదర్శంగా నిలిచారన్నారు. జర్నలిస్టుగా ఉండి అదిరింపులు, బెదిరింపులకు లొంగకుండా పుట్టపర్తి సాయిబాబా ఆలయంలో జరిగిన అనేక విషయాలను వెలుగులోకి తెచ్చారన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.రాజశేఖర్, జిల్లా నాయకుడు ధనరాజు, పీవైఎల్ నాయకులు పాల్గొన్నారు.

నేడు సాయినామ సంకీర్తన

ఒంగోలు కల్చరల్: మృత్యువుపై షిర్డీ సాయిబాబా సాధించిన విజయానికి గుర్తుగా ఆదివారం రాత్రి 8.30 గంటల నుంచి స్థానిక లాయరుపేట షిర్డీ సాయిబాబా మందిరంలో సాయి నామ సంకీర్తన నిర్వహించనున్నట్లు మందిర కమిటీ ప్రతినిధులు శనివారం తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు. అలాగే ఈ నెల 16న మందిరంలో ఏకాదశ రుద్రక్షీర మహాభిషేకాన్ని నిర్వహిస్తామన్నారు.

పాలసీలపై జీఎస్‌టీ హేయం!

రద్దు చేయాలని ఎల్‌ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ జోనల్ కార్యదర్శి డిమాండ్

ఒంగోలు టౌన్:

కేంద్ర ప్రభుత్వం ఇటీవల విధించిన జీఎస్‌టీని ఎల్‌ఐసీ పాలసీలకు రద్దు చేయాలని ఎల్‌ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జోనల్ కార్యదర్శి పీఎల్ నరసింహారావు డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం స్థానిక ఎల్‌బీజీ భవన్‌లో జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. పీఎల్‌ఐ పాలసీలకు జీఎస్‌టీ రద్దు చేసిన నేపథ్యంలో ఎల్‌ఐసీ పాలసీలకు కూడా రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వ ఎల్‌ఐసీ ఏజెంట్లకు కాంట్రిబ్యూషన్‌తో కూడిన పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలన్నారు. ఏజెంట్లకు డైమండ్ జూబ్లీ గిఫ్ట్‌లు అందించాలని కోరారు. మెడిక్లెయిమ్ గరిష్ట వయో పరిమితిని 85 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రూప్ ఇన్సూరెన్స్ వయసును 69 నుంచి 85 సంవత్సరాలకు పెంచాలన్నారు. క్లియో ఏజెంట్లను లైఫ్ మెంబర్లుగా పరిగణించి వారికి నెలవారీగా ఆఫీసు అలవెన్స్, టెలిఫోన్ అలవెన్స్ చెల్లించేలా చూడాలని డిమాండ్ చేశారు. సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు నల్లూరి వెంకటరావు, నాయకులు సీహెచ్ అప్పలనాయుడు, కె. బాలచంద్రం, ఎం. నరసింహారావుతోపాటు నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాల బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

ఎల్‌ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా చీదెళ్ల సుబ్బారావు, జి. శ్రీనివాసులు, అధ్యక్షునిగా రాగిపిండి రామకోటిరెడ్డి, కార్యదర్శిగా షేక్ మస్తాన్, ఉపాధ్యక్షునిగా ఎం. మల్లికార్జునరెడ్డి, సహాయ కార్యదర్శిగా ఎస్‌కే కాలేబాషా, కోశాధికారిగా ఎం. చిన్నయ్యతోపాటు మరో ఆరుగురు జిల్లా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. చిత్తూరు జిల్లాకు సంబంధించి అధ్యక్ష, కార్యదర్శులుగా సి. రాధాకృష్ణన్, పి. శ్రీనివాసులు, కోశాధికారిగా కె. మురళీకృష్ణలను ఎన్నుకున్నారు. ఎల్‌ఐసీ ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అక్టోబర్ మొదటి వారంలో డివిజన్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించాలని తీర్మానించారు.

రైల్వే ఫ్లైఓవర్లు నిర్మిస్తాం

- పాకల రైల్వే గేటు ప్రాంతాన్ని పరిశీలించిన ఎంపీ
- టంగుటూరు, ఊళ్లపాలెంలో అక్టోబర్‌లో పనులు ప్రారంభమవుతాయని వెల్లడి



పాకల రైల్వే గేటు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎంపీ వైవీ

సింగరాయకొండ:

కొండపి నియోజకవర్గంలో రైల్వే సమస్యల పరిష్కారానికి కేంద్రమంత్రి సురేష్ ప్రభు సహకారంతో పరిష్కరిస్తానని ఒంగోలు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఫ్లైఓవర్ నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు శనివారం పాకల రైల్వే గేటు ప్రాంతాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పాకల రైల్వే గేటు ప్రాంతంలో ఫ్లైఓవర్ నిర్మిస్తే.. పాకల, సోమరాజుపల్లి గ్రామాల్లోని సుమారు 15 పాలేలకు చెందిన వారికి ఉపయోగకరమని పాకల ప్రజలు తనను కోరారన్నారు. వారి అభ్యర్థన మేరకు ఇక్కడ ఫ్లైఓవర్ నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు వచ్చానన్నారు.

బీచ్ అభివృద్ధి చెందుతుంది

ఈ ప్రాజెక్టు పూర్తి అయితే బీచ్ కూడా అభివృద్ధి చెందుతుందని ఎంపీ అన్నారు. ఊళ్లపాలెం వెళ్లేందుకు సుమారు రూ. 4.60 కోట్ల అంచనా వ్యయంతో రైల్వే బ్రిడ్జి నిర్మాణాన్ని మంజూరు చేయించానని అయితే ఆర్ అండ్‌బీ అధికారులు నుంచి అనుమతులు రావడంలో జాప్యం కారణంగా నిర్మాణం కూడా ఆలస్యమైందని తెలిపారు. ఇటీవల ఒంగోలులో రైల్వే, అర్‌అండ్‌బీ అధికారులను పిలిపించి వారితో ఊళ్లపాలెం, టంగుటూరు రైల్వే బ్రిడ్జిల గురించి చర్చించానన్నారు. టంగుటూరులో నిర్మిస్తే దుకాణాలు, ఇళ్లు పోయి నష్టపోతామని అక్కడి ప్రజలు చెప్పారని దీంతో అండర్ బ్రిడ్జి నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అలాగే ఊరి చివర మరో రైల్వే ఓవర్‌బ్రిడ్జి నిర్మిస్తామని చెప్పారు. ఊళ్లపాలెం, టంగుటూరు బ్రిడ్జిల నిర్మాణం పనులు అక్టోబరు, నవంబరులో ప్రారంభమవుతాయని తెలిపారు. పాకల రైల్వే గేటు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్రమంతి సురేష్ ప్రభుతో మాట్లాడి మంజూరు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు, వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఢాకా పిచ్చిరెడ్డి, పార్టీ పాకల గ్రామ కమిటీ అధ్యక్షుడు కేశవరపు కృష్ణారెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, జిల్లా యువజన విభాగం ప్రదాన కార్యదర్శి సామంతుల రవికుమార్‌రెడ్డి, డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి, పార్టీ జరుగుమల్లి మండల కన్వీనర్ పాడిబండ్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ పామర్తి మాధవరావు, పురిణి శ్రీనివాసులరెడ్డి, పార్టీ మండల స్టూడెంట్ విభాగం అధ్యక్షుడు డి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయ అడ్మిషన్లు పారదర్శకంగా జరపాలి



ఎంపీ వైవీ సుబ్బారెడ్డితో ప్రిన్సిపాల్ శేఖర్

ఒంగోలు అర్బన్: రాజంపల్లి కేంద్రీయ విద్యాలయ అడ్మిషన్లు పారదర్శకంగా జరపాలని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ బొంతా శేఖర్‌కి ఎంపీ వైవీ సుబ్బారెడ్డి సూచించారు. స్థానిక ఎంపీ కార్యాలయంలో ప్రిన్సిపాల్ ఎంపీని కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ వైవీ పలు సూచనలు చేశారు. అడ్మిషన్లలో ఎటువంటి అవకతవకలు లేకుండా చూడాలన్నారు. బోధనలో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని కోరారు. వై. పాలెం, మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల్లో ఉండే మాజీ సైనికోద్యుగుల పిల్లలకు నూతన కేంద్రీయ విద్యాలయ సమచారం తెలయజేయాలని సూచించారు. ఒంగోలులో రెండో కేంద్రీయ విద్యాలయం క్యాంపస్ త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆర్టీసీ బస్టాండ్లలో మినీ థియేటర్లు

- 21 లోగా దరఖాస్తు చేసుకోవాలి
- ఆర్టీసీ ఈడీ శశిధర్

ఒంగోలు: జిల్లాలోని టంగుటూరు, అద్దంకి, మార్కాపురం, చీరాల, కందుకూరు బస్టాండ్లలోని ఖాళీ ప్రదేశాల్లో మినీ థియేటర్ల నిర్మాణం.. నిర్వహణ కోసం టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఆర్టీసీ కమర్షియల్ వింగ్ మినీ థియేటర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శశిధర్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక ఆర్టీసీ ఆర్‌ఎం కార్యాలయంలోని సమావేశమందిరంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో సమీక్షించారు. 25 సంవత్సరాలపాటు స్థలాన్ని లీజుకు ఇస్తామని.. మినీ థియేటర్‌లో గరిష్ట సీటింగ్ 199 మాత్రమే ఉండాలన్నారు. గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం వీటి నిర్మాణం కోసం కొంత వెసులుబాటు కల్పించిందని, ఆ క్రమంలో భాగంగానే విజయవాడ బస్టాండులో మినీ థియేటర్ నిర్మాణం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 39 ప్రాంతాల్లో టెండర్లను ఆహ్వానించామని, ప్రకాశం రీజియన్ పరిధిలో 5 ఉన్నాయన్నారు. కోటి రూపాయల టర్నోవర్, రూ. 50 లక్షల నగదు, సాంకేతికత అవసరం అవుతాయన్నారు. రూ. 5లక్షల డిపాజిట్‌తో పాటు రూ. 11500 దరఖాస్తు ఫీజు చెల్లించాలని వివరించారు.

టెండర్లు ఈనెల 21వతేదీ సాయంత్రం 5 గంటల్లోపు దాఖలు చేయాలన్నారు. 22వ తేదీ మధ్యాహ్నం 2గంటల తరువాత ఓపెన్ చేస్తామన్నారు. అత్యధికంగా కోట్‌చేసిన వారికే టెండర్లు ఖరారవుతాయని, ఒక సంవత్సరం గడువు లోపల నిర్మాణంతోపాటు అన్ని రకాలైన అనుమతులు పొందాల్సిన బాధ్యత టెండరుదారునిదేనన్నారు. తొలుత 15 సంవత్సరాలపాటు లీజుకు ఇస్తామని, ఆ తరువాత మరో 10 సంవత్సరాలపాటు లీజు పొడిగించుకునే అవకాశం ఉంటుందని వివరించారు.

రూ. 200 కోట్ల ఆదాయం లక్ష్యం

ఆర్టీసీ కమర్షియల్ ఆదాయం రూ. 120 కోట్లు ఉంటుందని, దానిని రూ. 200 కోట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఈడీ తెలిపారు. ఆర్టీసీ చార్జీల పెంపు కారణంగా ప్రయాణికులపై భారం పడుతుందని, అయితే చార్జీల భారం పడకుండా ఉండేందుకు కమర్షియల్ వ్యాపారంపై దృష్టి సారించామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని 2200 బస్సుల ద్వారా కార్గో వ్యాపారం చేస్తూ పాతిక కోట్ల ఆదాయాన్ని ఆర్జించామని, ఈనెల 26వ తేదీ నుంచి ఏఎన్‌ఎల్ గడువు ముగుస్తున్నందున పూర్తిస్థాయిలో ఏపీఎస్‌ఆర్టీసీ లాజిస్టిక్స్ పేరుతో వ్యాపారం చేస్తామని వివరించారు. తూకానికి సంబంధించి వేయింగ్ మెషీన్, బార్‌కోడ్ సిస్టం, జీఐఎస్ ద్వారా సరుకు డెలివరీ వివరాలను వినియోగదారుడు ఎప్పటికప్పుడు తెలుసుకునేలా దృష్టిసారించామన్నారు. ఆర్‌ఎం కె.ఆదంసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్రప్రదేశ్ బడా బాబులకా.. బడుగులకా?

కేంద్ర కనీస వేతనాల అడ్వయిజరీ బోర్డు చైర్మన్ ఆవుల గోవర్ధన్



మాట్లాడుతున్న ఆవుల గోవర్ధన్

ఒంగోలు:

స్వర్ణాంధ్రప్రదేశ్ బడా బాబులకా.. బడుగులకా అనే విషయాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించాలని కేంద్ర కనీస వేతనాల అడ్వయిజరీ బోర్డు చైర్మన్ ఆవుల గోవర్ధన్ కోరారు. శనివారం సాయంత్రం స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తాను జిల్లాలో అడుగు పెట్టిన తరువాత ఒక గ్రేడింగ్ కంపెనీని పరిశీలించానన్నారు. కంపెనీ రికార్డుల ప్రకారం రాష్ట్ర కనీస దినసరి కూలి రూ. 230గా ఉందని, కానీ ఇదే పనికి కేంద్ర కనీస వేతనాల చట్టం మాత్రం రూ. 359 ఇవ్వాలని సూచిస్తుందన్నారు. ఒకసారి పీఎఫ్ అకౌంట్ ఓపెన్ చేస్తే యాజమాన్యం మారినా అదే అకౌంట్ నిర్వహించుకునేందుకు యూనివర్సల్ కోడ్‌ను ఇస్తున్నామని, ఈఎస్సైకు సంబంధించి కార్మికుని తల్లిదండ్రులకు కూడా అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. యజమానితో సంబంధం లేకుండా పీఎఫ్‌ను కార్మికుడు కట్టుకోవచ్చని, దీనిపై రుణ సదుపాయం కూడా కల్పిస్తూ పలు మార్పులను కేంద్రం తీసుకువచ్చిందన్నారు.

రాష్ట్రంలో పరిస్థితి అధ్వానం

కేంద్ర స్థాయిలో ఇన్ని మార్పులు జరుగుతుంటే రాష్ట్రంలో మాత్రం పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు దాటినా కనీస వేతనాల నిర్ణాయక బోర్డు మాత్రం పనిచేయడంలేదని తెలిపారు. అన్ని షెడ్యూళ్లలోని కార్మికులు కనీస వేతనాలను పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డొక్కా మాణిక్యవరప్రసాద్‌ను బోర్డు చైర్మన్‌గా రాజీనామా చేసిన తర్వాత దానిని నేటికి భర్తీచేయలేదన్నారు. త్వరలో కేంద్రం మరికొన్ని మార్పులతో మినిమం వేజ్‌కోడ్ యాక్ట్‌ను ప్రవేశపెట్టనుందని, దీనికి ఇప్పటికే క్యాబినెట్ ఆమోదం లభించిందని చెప్పారు. కనీసవేతనం రూ. 14వేలుగా ఉంటుందని తెలిపారు. ఇప్పటికైనా స్వర్ణాంధ్ర ప్రదేశ్ తన లక్ష్యం అంటున్న ముఖ్యమంత్రి బడా బాబులను వదిలి బడుగులకోసం పనిచేయాలని కోరారు. బీజేపీ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె.కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు పీవీ కృష్ణారెడ్డి, బీజేఎంఎం జిల్లా అధ్యక్షుడు ముదివర్తి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలు ఉంటేనే ఉన్నత స్థానం



మాట్లాడుతున్న హెచ్‌ఆర్ జీఎం సురేష్

ఒంగోలు: ఇంటర్వ్యూ స్కిల్స్ కలిగి ఉన్న వ్యక్తులు త్వరగా ఉన్నత స్థానానికి చేరుకుంటారని చెన్నైలోని రీజెన్ పవర్‌టెక్ హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ ఎస్.సురేష్ అన్నారు. శనివారం స్థానిక పేస్ ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థులకు ఇంటర్వ్యూ స్కిల్స్‌పై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. 30 సంవత్సరాల తన అనుభవంలో ఎంతోమంది విద్యార్థులు ఇంటర్వ్యూలను ఫేస్ చేయడంలో ఇబ్బందులు పడి వైఫల్యాలను కొనితెచ్చుకున్న విషయాన్ని ప్రస్తావించారు. అలాంటి పరిస్థితి తమ విద్యార్థులకు రాకూడదనే ఉద్దేశంతో పేస్ కాలేజీ యాజమాన్యం విద్యార్థులకు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ స్కిల్స్ ఇప్పించేందుకు ముందుకు రావడం శుభపరిణామమన్నారు. కేవలం స్కిల్స్ ఉంటే సరిపోదని, దానికి చదువుతోపాటు ఆంగ్లభాషపై పట్టు కూడా అవసరం అన్నారు. ఇవన్నీ ఉంటే బీటెక్ తరువాత ఉద్యోగం కోసం దృష్టిసారించరని, వ్యాపారవేత్తగా మారడమా లేక ఉన్నత చదువులకు వెళ్లడమా అని ఆలోచిస్తారని చెప్పారు. పేస్ కాలేజీ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత దారుణ హత్య

- మృతదేహాన్ని కాలువలో పడేసిన హంతకులు
- పోలీసుల అదుపులో అనుమానితులు


సంఘటన స్థలంలో మరియమ్మ మృతదేహం


వాసన పసిగడుతున్న పోలీసు జాగిలం

కందుకూరు :

వివాహిత దారుణ హత్యకు గురైంది. ఈ సంఘటన పట్టణంలో శనివారం వెలుగు చూసింది. /పోలీసుల కథనం ప్రకారం.. పొన్నలూరు మండలం వెల్లటూరుకు చెందిన ఇత్తడి మరియమ్మ (27)కు జరుగుమల్లి మండలం నందనవనం గ్రామానికి చెందిన రవితో 11 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి పదేళ్ల కుమారుడు ఉన్నాడు. భర్తతో విభేదాల కారణంగా ఆమె ఒంటరిగా నివాసం ఉంటోంది. పట్టణంలోని జనార్ధన కాలనీలో ఓ గదిని అద్దెకు తీసుకుంది. వివాహాలు, ఫంక్షన్‌లకు భోజనాలు తయారు చేసే పనులకు వెళ్తూ జీవనం సాగిస్తోంది. ఈ నేపథ్యంలో ఇంటికి సమీపంలో ఉన్న ఖాళీ స్థలంలో మరియమ్మ మృతదేహమై కనిపించింది. మృతదేహం పడి ఉన్న తీరు, ఒంటిపై దుస్తులు చెరిగిపోవడంతో హంతకులు ఆమెపై లైంగిక దాడికి పాల్పడి హత్య చేసి ఉంటారని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. స్థానికులు కూడా హత్యేగానే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని సీఐ నరసింహారావు పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా పోలీస్ జాగిలాన్ని రప్పించారు. జాగిలం సంఘటన స్థలంలో కొద్దిసేపు తిరిగిన అనంతరం అక్కడి నుంచి నేరుగా సమ్మర్ స్టోరేజీ ట్యాంకు వరకు వెళ్లింది.

పోలీసుల అదుపులో అనుమానితులు

మహిళ హత్య కేసుకు సంబంధించి ఇప్పటికే పలువురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ప్రధానంగా పట్టణంలో మెకానిక్‌గా పనిచేసే బాజీ అనే యువకుడితో మరియమ్మకు వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య విభేదాలు వచ్చి హత్య జరిగి ఉంటుందనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. పలువురు వంట మేస్త్రిలను కూడా పోలీసులు విచారిస్తున్నారు. పోలీసుల విచారణ అనంతరం మరియమ్మ హత్యకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడయ్యే అకాశం ఉంది.

మోసం కేసులో ఇద్దరి అరెస్టు

దొనకొండ :

ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంతమంది వద్ద డబ్బులు వసూలు చేసి మోసం చేసిన ఇద్దరిని పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఎస్‌ఐ కె.అజయ్‌కుమార్ కథనం ప్రకారం.. మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన వెంకట సుబ్బయ్య, రుద్రసముద్రం గ్రామానికి చెందిన పెమ్మసాని కోటేశ్వరరావులు ఉద్యోగాల పేరుతో పలువురి వద్ద డబ్బులు వసూలు చేశారు. ఎంతకూ ప్రభుత్వ ఉద్యోగాలు రాకపోవడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితులు వెంకట సుబ్బయ్య, కోటేశ్వరరావులను ఎస్‌ఐ అజయ్‌కుమార్ అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. న్యాయమూర్తి వారికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్‌ఐ అజయ్‌కుమార్ తెలిపారు.


నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌ఐ అజయ్‌కుమార్

నా ఇష్టం.. నేను కానిస్టేబుల్‌ను!

- ఒంగోలులోని నెల్లూరు బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సుకు అడ్డంగా పెట్టిన బైకు
- 20 నిమిషాలకుపైగా నిలిచిన ట్రాఫిక్
- ప్రజల ఆగ్రహంతో వెనక్కి తగ్గిన కానిస్టేబుల్


బైకు అడ్డం పెట్టడంతో నిలిచిన ఆర్టీసీ బస్సు


ట్రాఫిక్ ఆగినా బైకును పక్కకు తీయని ఆర్టీఓ కార్యాలయ కానిస్టేబుల్

ఒంగోలు క్రైం : రవాణ శాఖ కానిస్టేబుల్ ఒకరు నగరంలోని నెల్లూరు బస్టాండ్ సమీపంలో శనివారం మధ్యాహ్నం కాసేపు హడావుడి సృష్టించాడు. మిట్టమధ్యాహ్నం కందుకూరు వెళ్తున్న ఆర్టీసీ డబుల్ స్టాఫ్ బస్సుకు తన మోటారు సైకిల్ అడ్డంగా పెట్టి నానా బీభత్సం చేశాడు. ఇతడి చేష్టలకు నగరంలోని నెల్లూరు బస్టాండ్ సెంటర్‌లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దాదాపు 20 నిమిషాలకు పైగా ట్రాఫిక్ ఆగిపోయింది. బస్సు డ్రైవర్‌తో కానిస్టేబుల్ ఘర్షణకు దిగాడు. తాను ఆర్టీఓ కానిస్టేబుల్‌నంటూ డ్రైవర్‌పైకి దూకాడు. ట్రాఫిక్‌లో నిలిచిపోయిన వాహనదారులు, బస్సులోని ప్రయాణికులంతా కానిస్టేబుల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా వినకుండా డ్రైవర్‌తో ఘర్షణకు దిగుతున్నాడు. పోలీసులకు ఫిర్యాదు చేస్తామని ప్రయాణికులు హెచ్చరించడంతో అప్పుడుకానీ బస్సుకు అడ్డంగా ఉంచిన మోటారు సైకిల్‌ను పక్కకు తీయలేదు.

ఏమైందంటే..?

కానిస్టేబుల్ నెల్లూరు బస్టాండ్‌లోని రాజధాని హోటల్ ఎదురుగా ఉన్న పెట్రోల్ బంక్‌లో పెట్రోలు కొట్టించుకొని రోడ్డు మీదకు వచ్చాడు. పెట్రోల్ బంక్ నుంచి ఇవతల వైపునకు తన మోటారు సైకిల్‌పై వస్తున్నాడు. ఈలోగా ఏపీ 27 టీవై 7299 (సర్వీస్ నంబర్ –5868) ఆర్టీసీ డబుల్ స్టాఫ్ బస్సు కందుకూరు వెళ్తోంది. తాను వస్తున్నా అడ్డదిడ్డంగా బస్సును రానిచ్చాడని ఆగ్రహించిన కానిస్టేబుల్.. బస్సును ఓవర్‌టేక్ చేసి తన మోటారు సైకిల్‌ను అడ్డంగా పెట్టి రాద్ధాంతం సృష్టించాడు.

కేరళ వాసి అరెస్టు

18 కిలోల గంజాయి స్వాధీనం


వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌ఐ మల్లికార్జున

గిద్దలూరు : స్థానిక రైల్వేస్టేషన్‌లో గంజాయి తరలిస్తున్న కేరళ వాసిని శుక్రవారం సాయంత్రం అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ కొమర మల్లికార్జున తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన నిందితుడి వివరాలు మీడియాకు వెల్లడించారు. ఎస్‌ఐ కథనం ప్రకారం.. కేరళకు చెందిన అప్పుకుట్టిన్ పిళ్లయిరాజు అనే వ్యక్తి ఈ నెల 9వ తేదీన విశాఖపట్నం నుంచి రైలులో గిద్దలూరు వచ్చాడు. ఆయన వద్ద 18 కిలోల గంజాయి ప్యాకెట్లు ఉన్నాయి. వాటిని గిద్దలూరుకు చెందిన కొందరికి విక్రయించాల్సి ఉంది. మొత్తం తొమ్మిది ప్యాకెట్లలో 18 కిలోల గంజాయి ఉంది. గిద్దలూరులో బోయ ప్రసాద్ అనే వ్యక్తి వచ్చి గంజాయి తీసుకుంటాడని కేరళ వ్యక్తికి జి.నిడదనూరు మండలం మద్దిమడుగుకు చెందిన కృష్ణ, రాజు చెప్పారు. గిద్దలూరు రైల్వేస్టేషన్‌లో దిగిన తర్వాత సరుకు తీసుకెళ్లేందుకు ఎవరూ రాకపోవడంతో వారి కోసం కేరళ వ్యక్తి వేచి చూస్తున్నాడు. అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని గుర్తించిన స్థానికులు.. పోలీసులకు సమాచారం అందించారు. ఉన్నతాధికారుల అనుమతి మేరకు ఎస్‌ఐ తన సిబ్బందితో రైల్వేస్టేషన్‌కు వెళ్లారు. అక్కడ అనుమానాస్పదంగా తిరుగుతున్న పిళ్లయిరాజు పోలీసులను చూసి పారిపోతుండగా వెంటపడి పట్టుకుని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ మల్లికార్జున తెలిపారు. తహసీల్దార్ జి.విజయలక్ష్మితో కలిసి అతడిని పోలీసులు సోదా చేయగా 18 కిలోల గంజాయి పట్టుబడింది. బోయ ప్రసాద్తో పాటు కేరళ వ్యక్తికి గంజాయి సరఫరా చేసిన కొందరిని త్వరలో అరెస్టు చేస్తామని ఎస్‌ఐ మల్లికార్జున విశ్వాసం వ్యక్తం చేశారు.

లారీ ఢీకొని వృద్ధుడి దుర్మరణం

మార్టూరు :

రోడ్డుపై వెళ్తున్న వృద్ధుడిని లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఈ సంఘటన స్థానిక కొణిదెన సెంటర్‌లో శనివారం రాత్రి జరిగింది. వివరాలు.. స్థానిక అంబేడ్కర్ కాలనీకి చెందిన చావలి భాస్కర్‌రావు (62) కొణిదెన రోడ్డులో నడుచుకుంటూ వెళ్తున్నాడు. బల్లికురవ నుంచి మార్టూరు వస్తున్న లారీ భాస్కర్‌రావును ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని స్థానికులు స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలికను వేధిస్తున్న కేసులో నిందితుడి అరెస్టు

నిందితుడిది రాజమండ్రి

టంగుటూరు : కొంతకాలంగా ఆన్‌లైన్‌లో బాలికను వేధిస్తున్న యువకుడిని పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు. శనివారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ వెంకటేశ్వర్లుతో కలిసి సింగరాయకొండ సీఐ భీమానాయక్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిందితుడి వివరాలు వెల్లడించారు. సీఐ కథనం ప్రకారం.. టంగుటూరుకు చెందిన 17 ఏళ్ల బాలికను రాజమండ్రికి చెందిన చింతపల్లి బాబు వరప్రసాద్ కొన్ని నెలలుగా వివిధ మార్గాల్లో వేధిస్తున్నాడు. బాలిక తన తల్లిదండ్రులతో తిరుపతి వెళ్లగా అక్కడ గోత్రనామాలతో అర్చనలు చేయించుకునే సమయంలో వివరాలు విన్న వరప్రసాద్.. ఫేస్‌బుక్ ద్వారా బాలికకు ఫ్రెండ్ రిక్వెస్ట్ పాంపాడు. తాను కోటీశ్వరుడినని, మా నాన్న ఎస్‌ఐగా బాలికతో పరిచయం పెంచుకున్నాడు. ఫేస్‌బుక్ ద్వారా ఆన్‌లైన్‌లో మాటలు కలిపాడు. అనంతరం తనను ప్రేమించాలంటూ బాలికపై ఒత్తిడి చేశాడు. లేదంటే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. కళాశాలకు వచ్చి బలవంతంగా బాలిక ఫొటోలు తీసుకున్నాడు. ఓసారి తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో వచ్చి బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. అనంతరం ఫొటోషాప్ తదితర టెక్నాలజీతో ఫొటోలు మార్ఫింగ్ చేసి అసభ్యంగా తయారు చేశాడు. ఆ ఫొటోలను తన స్నేహితులు, బాలిక తల్లిదండ్రులకు పంపాడు. ఏడాదిన్నరగా వరప్రసాద్ వేధింపులు తట్టుకోలేక బాధితురాలు తన తల్లిదండ్రుల వద్ద గోడు వెళ్లబోసుకుంది. తల్లిదండ్రులు గత నెల 16న స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేసి నిందితుడు వరప్రసాద్‌ను స్థానిక రైల్వేస్టేషన్ వద్ద అరెస్టు చేసి కటకటాల వెనక్కి నెట్టారు.

పురుగుమందు తాగి వివాహిత ఆత్మహత్య


నీలవేణి మృతదేహం

చీరాల రూరల్ : తీవ్ర తలనొప్పితో బాధపడుతున్న గృహిణి సీతలపానీయంలో పురుగుమందు కలుపుకుని తాగి బలవన్మరణానికి పాల్పడింది. ఈ సంఘటన స్థానిక దండుబాట రోడ్డులోని నరసింహస్వామి దేవస్థానం వెనుక నిర్జన ప్రాంతంలో శనివారం జరిగింది. ఒన్‌టౌన్ సీఐ వి.సూర్య నారాయణ కథనం ప్రకారం.. స్థానిక విఠల్‌నగర్‌లోని చిన్న రాములు వారి గుడి ప్రాంతంలో నివసించే వాకాడ నీలవేణి (35) కొంతకాలంగా తలనొప్పితో బాధపడుతోంది. ఎన్ని మందులు వాడినా తగ్గకపోవడంతో ఆమె తీవ్ర మనస్తాపం చెందింది. ఈ నేపథ్యంలో దండుబాట రోడ్డులోని నరసింహస్వామి గుడి వెనుక ప్రాంతంలో సీతలపానీయంలో పురుగుమందు కలుపుకుని తాగి బలవన్మరణానికి పాల్పడింది. గమనించిన స్థానికులు మృతురాలి భర్త సన్యాసి, పోలీసులకు సమాచారం అందించారు. ఒన్‌టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతురాలికి కుమారుడు, కుమార్తై ఉన్నారు.

8&9
స్థానికం
ప్రకాశం | ఆదివారం | ఆగస్టు | 13 | 2017
సాక్షి



రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు వైద్యసేవలు అందించేందుకు ఇప్పటి వరకు ప్రభుత్వ నిబంధనలు గుదిబండగా ఉండేవి. ఈ తలనొప్పి మాకెందుకులే అంటూ బాధితులను ఆదుకునేందుకు జనం కూడా వెనకడుగు వేసేవారు. తాజాగా ప్రమాద బాధితులకు సహాయం చేసేవారికి అనుకూలంగా సుప్రీంకోర్టు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇది ప్రమాద బాధితులకు సహాయం చేసే వారికి అండగా నిలుస్తుంది. వీరిని ఎలాంటి వేధింపులకు గురి చేసేందుకు వీలు లేదు. వీరి వివరాలు సైతం గోప్యంగా ఉంచుతారు.

సాయం చేస్తే చిక్కులుండవ్


- రోడ్డు ప్రమాద క్షతగాత్రులను ఆదుకుందాం
- వారికి సహాయం చేస్తే వేధింపులుండవు
- సుప్రీంకోర్టు సరికొత్త మార్గదర్శకాలు
- ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలల్లో తక్షణం అమలు
- నిరాకరించే వైద్యులపై చర్యలు

సాక్షి, ఒంగోలు :

ఒకటి కాదు.. రెండు కాదు.. రోజూ ఏదో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరగడం సర్వ సాధారణమయ్యాయి. ఈ నేపథ్యంలో క్షతగాత్రులకు వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వ నిబంధనలు ప్రతిబంధకంగా ఉన్నాయి. బాధితుల అత్యవసర పరిస్థితి చూసి ఎవరైనా స్పందించి ఆస్పత్రిలో చేర్చినా, వారిని పోలీసులు విచారణ పేరుతో వేధింపులు ఎక్కువగా ఉండేవి. వివరాలు సేకరించేందుకు గంటల తరబడి నిలిపే సేవారు. ఇది చాలదన్నట్లు కేసులంటూ కోర్టుల చుట్టూ తిప్పేవారు. ఫలితంగా ఈ నిబంధనల తలనొప్పి తమకెందుకని జనం వెనకడుగు వేసేవారు. అందుకే రక్షించడానికి అవకాశం ఉన్నా కూడా ఎవరూ బాధ్యత తీసుకునేందుకు సిద్ధపడేవారు కాదు.

గెజిట్ నోటిఫికేషన్ ఏం చెప్పింది?

రోడ్డుప్రమాదంలో బాధితులకు తక్షణ సాయం అందించేందుకు వారికి సమీపంలోని ఆస్పత్రికి తరలించేవారికి ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రప్రభుత్వం సరికొత్త నిబంధనలతో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశ రాజధాని ఢిల్లీకి చెందిన సేవ్ లైవ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ప్రమాద బాధితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ప్రమాద బాధితులకు, సాయం చేసేవారికి అనుకూలంగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ప్రకారం ప్రమాద బాధితులకు సాయం చేసేవారు తమ వివరాలను చెప్పకపోయినా.. వారు తీసుకొచ్చిన క్షతగాత్రులను ఆస్పత్రిలో చేర్చుకోవాల్సిందే. వారు తమ వివరాలను వెల్లడించి స్వచ్ఛందంగా కోర్టుకు వచ్చి సాక్ష్యం చెబుతామంటేనే పోలీసులు వారి వివరాలు నమోదు చేసు కోవాలి. లేని పక్షంలో క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రిలో చేర్పించి రక్షకులు వెళ్లిపోవచ్చు.



గెజిట్ నిబంధనలు

పేరు చెప్పాల్సిన అవసరం లేదు. రోడ్డు ప్రమాద బాధితులను సమీపంలోని ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తీసుకుని రావచ్చు. అతన్ని వైద్యుల పర్యవేక్షణలో ఉంచి వెంటనే వెళ్లిపోవచ్చు. తమ వివరాలు, చిరునామా చెప్పి అక్కడ నుంచి వెళ్లిపోవచ్చు. అంతకు మించి ఆస్పత్రి సిబ్బంది రక్షించిన వ్యక్తిని వివరాలేమీ అడగరు. ఉండమనిచెప్పరు. సాయం చేసిన వారి వివరాలను ఎట్టిపరిస్థితుల్లో ఇతరులకు వెల్లడించకూడదు. ఇలా చేస్తే వారిపై చర్యలు తీసుకుంటారు.

ఒక్కసారే కోర్టుకు..

ఎవరైనా రోడ్డు ప్రమాదానికి ప్రత్యక్ష సాక్షి అయితే కేసు దర్యాప్తులో భాగంగా తన వివరాలను పోలీసులకు అందజేయవచ్చు. వీరు కేసు విచారణలో భాగంగా సాక్ష్యం చెప్పేందుకు ఒక్కసారి కోర్టుకు హాజరు కావాల్సి ఉంటుంది. అతన్ని విచారణ పేరిట వేధింపులకు గురిచేయకూడదు. ఎప్పుడు రావాలో సదరు సాక్షికి తెలియజేయాలి. తరువాత అతన్ని కోర్టుకు పిలువకూడదు.

విలువైన కాలం

రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వెంటనే సహాయం చేసేవారు చాలా అరుదు. ఇందుకు నిబంధనలు కూడా ఒక కారణమవుతున్నాయి. రోడ్డుప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను కాపాడడానికి ప్రతిక్షణం అమూల్యమైందే. ఈ క్షణాలను గోల్డెన్ అవర్స్‌గా పిలుస్తారు. క్లిష్టపరిస్థితుల్లో సాయం చేయాలని మనసు ఉన్నా కేసుల భయంతో ఎవరూ ముందుకు రాకపోవచ్చు. అందుకే బాధితులను ఎవరైనా ఆస్పత్రికి తరలించేలా సుప్రీంకోర్టు మార్గదర్శకాలు విడుదల చేసింది. బాధితులను ఆస్పత్రిలో చేర్పించిన వారిపై కొత్త గెజిట్ ప్రకారం సివిల్, క్రిమినల్ కేసులు పెట్టేందుకు అవకాశం లేదు.



క్షతగాత్రులకు సత్వరమే వైద్యం

ప్రమాద బాధితులకు తక్షణమే చికిత్స అందించాలి. ఏ వైద్యుడైనా, ఏ కారణం లేకుండా చికిత్స చేసేందుకు నిరాకరిస్తే అతనిపై ఇండియన్ మెడికల్ కౌన్సిల్ నిబంధనల మేరకు క్రమశిక్షణా చర్యలు తీసుకోవచ్చు. ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రి ఈ నిబంధనలు తక్షణమే అమలు చేయాలి.




ఆకు రౌడీగా.. విలన్‌గా.. గూండాగా.. తండ్రిగా.. స్నేహితుడిగా.. ఇలా వెండితెరపై విలక్షణ పాత్రలు పోషించి సినీ అభిమానులను మెప్పించారు ప్రముఖ నటుడు గిరిబాబు. మూడు సినిమాలకు నిర్మాతగా వ్యవహరించిన ఆయన.. మెగాఫోన్ చేతపట్టి మరో మూడు సినిమాలకు దర్శకత్వం వహించారు. వందల సినిమాల్లో తన నటనా ప్రతిభతో ప్రేక్షకులను అలరించిన గిరిబాబు సొంతూరు కొరిశపాడు మండలం రావినూతల. అసలు పేరు యర్రా శేషగిరిరావు. వెండితెరపై ఓ వెలుగు వెలిగిన గిరిబాబు.. 'మా ఊరే నాకు బృందావనం' అంటున్నారు. తన చిన్ననాటి సంగతులు, మధుర స్మృతులను 'సాక్షి'తో పంచుకున్నారు. – అద్దంకి



స్వగ్రామంలో గిరిబాబు ఇల్లు



పర్సనల్ టైమ్



రావినూతల గ్రామ వ్యూ

మా ఊరే బృందావనం



- పల్లెటూరిలో పుట్టడం నా అదృష్టం
- ఇప్పటికీ జొన్న సంగటి, చింతకాయ పచ్చడి తింటా
- కోతికొమ్మచ్చి, బెచ్చాలాట ఆడే ఆ రోజులే వేరు
- 'సాక్షి'తో సినీ నటుడు గిరిబాబు

మా ఊరు రావినూతల జిల్లాలో ఒక ఆదర్శ గ్రామంగా పేరుగాంచింది. నా బాల్యం నుంచి 29వ ఏట వరకు ఊర్లోనే ఉన్నా. ఆ తర్వాత సినిమాల్లో అవకాశం రావడంతో మద్రాసు వెళ్లా. ఎందరో గొప్ప గొప్ప నటులతో నటించా. అదంతా మీకు తెలిసిందే. ఎంత పెద్ద నగరాల్లో ఉన్నా.. నాకు, నా కుటుంబ సభ్యులకు స్వగ్రామంపై మమకారం ఎక్కువ. వీలుదొరికినప్పుడల్లా ఊరికి వచ్చి స్నేహితులతో, బంధువులతో గడుపుతా. రాజకీయం, సినీ రంగం ఒక తాను ముక్కలే. ఈ రెండు రంగాల్లో ఎప్పుడూ స్వార్థంతో పరుగులు తీయడమే సరిపోతుంది. నిజమైన బంధాలు అక్కడ ఉండవు. అక్కడన్నీ నాటకాలే. నిజమైన బంధాన్ని పంచే స్నేహితులు, ఆత్మీయుల కోసం సొంత ఊరు వచ్చి అనుభూతులు మూటగట్టుకుని వెళ్తుంటా. గ్రామంలో ఎవరింట శుభకార్యం జరిగినా పిలుస్తారు, అందరిళ్లకూ వెళ్తా. అదే వారికీ నాకు ఉన్న అనుబంధం. నాకు జన్మనిచ్చిన భూమి మీద ప్రేమ ఎక్కువ. గ్రామస్తులందరి సహకారంతో మౌలిక వసతులు ఏర్పాటు చేసుకున్నాం. అందరూ వేసవి సెలవులకు బృందావనం, ఊటీ, కొడైకెనాల్ వెళ్తుంటారు. మాకు మాత్రం మా సొంతూరే బృందావనం, ఊటీ, కొడైకెనాల్. ఏటా 20 రోజులపాటు కుటుంబ సమేతంగా ఊరికి వచ్చి ఉంటా. గతంలో అయితే మే నెల నుంచి జూన్ 10వ తేదీ వరకు ఇక్కడే ఉండేవాణ్ని. నా జీవితంలో సినిమా ఆవకాశం దక్కడం, చిత్ర పరిశ్రమలో నిరంతరం అవకాశాలు రావడం ఎప్పటికీ మరిచిపోలేను. మా అమ్మ, నా భార్య మరణం నా జీవితంలో విషాధకర సంఘటనలు.

అక్కడన్నీ నాటకాలే.. అందుకే ఊరికొస్తా

సంగటి, చింతకాయ పచ్చడి.. ఆ రుచే వేరు

అప్పట్లో వరి అన్నం లేదు. రాత్రి సమయంలో వరిగ అన్నం, పప్పుచారు, ఉదయం జొన్న సంగటి, సజ్జ సంగటి తినేవాళ్లం. సంగటి, చింతకాయ పచ్చడి తింటే ఆ రుచే వేరు. పండుగలకు సోమి బువ్వ, ఆబువ్వ(వరి అన్నం) వండేవాళ్లు. నేను ఇప్పటికీ మా ఇంట్లో జొన్న సంగటి, చింతకాయ పచ్చడి తింటాం. మా ఊరిలో వండే పకోడీలు, అరిసెలు, గారెలు, పులి బొంగరాలు అంటే ఎంతో ఇష్టం. ఏటా 40 కేజీల చింత తొక్కు పెట్టించి హైదరాబాద్ తీసుకెళ్తా. చింతకాయ తొక్కు కోసం నా సహ నటులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తుంటారు. అందరికీ పెడతాం.

అప్పుడీ హోటళ్లు, టిఫిన్లు లేవు



మా ఊరికి వస్తే చాలు.. బాల్యం, అప్పుడు ఆడుకున్న ఆటలు, స్నేహితులతో చేసిన అల్లరి అన్నీ గుర్తొస్తాయి. పల్లెటూరులో పుట్టడం నా అదృష్టం. పల్లెటూరి వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. మిత్రులతో కలిసి కోతికొమ్మచ్చి, బెచ్చాల ఆట, బొంగరాలాట ఆడుకునేవాణ్ని. నాటి సంగతులను ఇప్పటికీ గుర్తు తెచ్చుకుంటూ ఉంటా. పట్టణంలో పెరిగిన వారికన్నా గ్రామాల్లో పెరిగిన వారు చాలా అదృష్ణవంతులు. దాదాపు ఏ వస్తువూ కొనుక్కునే పనిలేదు. బడి సెలవు రోజుల్లో పొలాలకు వెళ్లి తాటిచెట్లు ఎక్కి కాయలు కోసి తినేవాళ్లం. జెముడు కాయలు(నాగజెముడు కాయలు) భలే ఉండేవి. బాల్యం అంతా సరదా సరదాగా ఉండేది. అప్పుడీ హోటళ్లు, టిఫిన్లు లేవు. కలుషితం కాని, ప్రకృతి ప్రసాదించిన రకరకాల పళ్లను హాయిగా తినేవాళ్లం. నా చిన్న తనంలో పెళ్లిళ్లు ఐదు రోజులు జరిగేవి. పెళ్లి రోజుల్లో చేసే పనులకు ఒక అర్థం ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది.

డిటెక్టివ్ నవలలు చదివేవాడిని..

ఖాళీ సమయాల్లో టీవీలో పాత సినిమాలు చూస్తుంటా. పుస్తకాలు, పేపర్లు చదువుతా. విశ్వనాథ సత్యనారాయణ అంటే చాలా ఇష్టం. ఆయన రాసిన సాహిత్యం నవలలు ఇష్టంగా చదువుతా. అప్పట్లో డిటెక్టివ్ నవలలు బాగా చదివేవాడిని. రామాయణ, మహాభారత, భాగవతాలు, చరిత్ర, పురాణాలు అంటే ఇష్టం. బీరువా నిండా పుస్తకాలున్నాయి. వెండి తెరపై దాదాపు అన్ని పాత్రల్లో నటించా.



రావినూతలలో కళాప్రాంగణం

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ వెటర్నరి, అగ్రికల్చర్ డిప్లొమా కోర్సుల అడ్మిషన్స్ లాస్ట్ డేట్: 16.08.2017, NGR Jr. కాలేజ్, మదనపల్లి, ✆ 9502491901, 9441574659. [T-434]

■ Medical Registration MBBS, BDS, BA, MS, BUMS, ANM, GNM, D.Ed, B.Ed, D-Pharma more details. SMS/Whatsapp : 9893869473 [H-691403]

M.Sc & M.Com అడ్మిషన్లు

■శ్రీ గౌతమి PG కాలేజి – దర్శి నందు M-Sc ఫిజిక్స్ మ్యాథ్స్, కెమిస్ట్రీ, స్టాటిస్టిక్స్ మరియు M.Com నందు అడ్మిషన్స్ (సీట్లు) కలవు. ఎలాంటి ఫీజులేదు ✆ 98668 48371, 83339 05101 [O-595259]

10th/ ఇంటర్ వన్ సిట్టింగ్

■డైరెక్ట్ 10th, ఇంటర్ వన్‌సిట్టింగ్ B.A, B.com, BBM అడ్మిషన్లు జరుగుచున్నవి. వివరాలకు సంప్ర।।: విజయభారతి కోచింగ్ సెంటర్, అంజయ్యరోడ్, ఒంగోలు ✆ 99497 89361 [O-595415]

TUTION POINT

■Tutions & Home Tutions For 6th to 10th and Inter Maths, Physics, Chemistry. Dharani Tution Centre. R.P Road. Opp. Vedhasri School. OGL. ✆ 97034 13777 [O-603180]

SPOT ADMINISSION 2017

■ SPOT ADMINISSION 2017 B.Sc (Agricuture), B.A.M.S, M.B.B.S. Cont: 9177379123, 9492028760, www.stenora.in [K-863601]

Goods

PACKERS & MOVERS

■Balaji Packers & Movers House hold Articles Pack & Move all over India. Near Bhashyam School, M.M.Road, Ongole ✆ 95536 66786, 90526 66786 [O-603177]

■Sai Packers & Movers the Shifting experts... House hold Articles Pack & Move all over India. 60 ft Road, S.N Puram, OGL ✆ 91605 77788, 91603 77788 [O-603247]

Real Estate

PLOT/FLATS FOR SALE

■గుంటూరుసిటీ,గోరంట్లలోని,అంజలి, కల్పతరువు, లాం,చలపతిభాష్యంస్కూల్,సొసైటి,అగతవరప్పాడు,రెడ్డిపాలెం,వెనిగండ్ల,కొత్తబైపాస్,ప్రైవేట్‌వెంచర్స్ &జనచైతన్యప్లాట్లుఅ/కొసంప్ర।। 97052 29529 [G-618132]

■AP నూతన రాజధాని అమరావతిని ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ.16,00,000/– మాత్రమే. ✆0863–2261313, 94904 51313 [G-46]

పొలము అమ్మబడును

■ప్రకాశంజిల్లా, పెద్దారవీడుదగ్గర, 20 ఎకరాలు పొలం – కరెంటు, బోరు, ఫెన్సింగ్ మరియు క్లియర్ టైటిల్‌తో ఉన్నది అమ్మబడును. వివరాలకు సంప్ర।। ✆ 97048 54047 [O-595422]

BUILDING FOR SALE

■ఒంగోలు టౌన్ M.M.డొంక, ప్రగతినగర్‌కు పడమరవైపున శ్రీఅయ్యప్పటౌన్ ఫిప్‌లో 20 గ।।లో నిర్మాణం జరుగుచున్న డబుల్ బెడ్‌రూం ఇ।।ఇళ్ళు–4 అమ్మబడును. ✆ 97053 52627 [O-595264]

■ఒంగోలుటౌన్ మంగమూరుడొంక రామచంద్ర మిషన్ – ఆశ్రమంలోపల 27X50 కొలతలు గల 19 గదుల స్థలంలో నిర్మించిన 2అంతస్థుల ఇ।।ఇల్లు అమ్మబడును. రెడీటూ ఆక్యూపై✆97053 52627 [O-595263]

■ఒంగోలు M.M. డొంక మర్రిచెట్టు దగ్గర అక్షర టవర్స్ అపార్ట్‌మెంట్ ప్రక్కన, కార్ పార్కింగ్, 100% వాస్తు (G+1) ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మబడును. సంప్ర।। S.S.S. హోమ్స్– ఒంగోలు ✆ 97039 98899 [O-595253]

BUILDING CONSTRUCTION

■రమాదేవి కన్‌స్ట్రక్షన్స్ 27 సం।।ల అపారమైన అనుభవం కలవారు ఇండిపెండెంట్ ఇల్లు, డూప్లెక్స్ ఇల్లు, ఆపార్ట్‌మెంట్స్, స్కూల్స్, కాలేజెస్, ఇండస్ట్రియల్ ఫ్యాక్టరీస్, హాస్పిటల్స్ ఎలాంటి కట్టడాలయిన అన్ని మెటీరియల్స్‌తో సహా కన్‌స్ట్రక్షన్ చేయగలము. ✆ 98851 83999 [G-269]

LAND FOR SALE

■పొలం అమ్మబడును: ప్రకాశం జిల్లా అద్దంకి (మండలం) నుండి శింగరకొండ పోయే రోడ్డు నందు ఆంజనేయ స్వామి గుడి (గోపాలపురం)కి దగ్గరలో, చెన్నై – నార్కెట్‌పల్లి హైవే, ప్రముఖ విద్యాలయాల ప్రక్కన, ఇండియన్ పెట్రోల్ బంక్‌కు దగ్గరలో, రోడ్డుకు ఆనుకొని 1.17 సెంట్లు పొలం, మరియు ఎదురుగా 1.26 సెంట్లు, 60 సెంట్ల పొలం విడివిడిగా అమ్మబడును. కమర్షియల్ మరియు ఇంటి నిర్మాణానికి, అపార్ట్‌మెంట్స్, హాస్పిటల్స్‌కు అనువుగా యున్నది. సంప్ర: పసుపులేటి సుబ్బారావు, ✆ 98480 05889, 81878 08384, 93948 33394 [G-833]

INDUSTRY

■60 Kw Solar Roof Top Plant At ITC Guntur & 25 kw Roof Top Plant at Engineering College in Hyderabad 25 years PPA for Sale Contact: 9966030317/9966030372 [HA-48115]

Services

BUSINESS OFFER

■సబ్‌డీలర్లు కావలెను. MC బ్రాండ్ సోడా, జీరామసాలా & కూల్‌డ్రింక్స్ మార్కెట్ చేయుటకు నెల్లూరు జిల్లాలో సబ్ డీలర్లు కావలెను. సంప్ర।।✆ 99516 71114, 99088 75915 [O-595425]

■కార్తికేయ ఏజెన్సీస్ ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం. తయారైనవి మేమే కొంటాం. రాజమహేంద్రవరం. Cell: 93942 36236. [R-721]

■తక్కువ పెట్టుబడితో రైల్వే ఆథరైజ్డ్ టికెట్ బుకింగ్ ఏజన్సీ పరిమితమైన లైసెన్స్‌లు కలవు. ప్రముఖ ప్రభుత్వరంగ బ్యాంక్ ద్వారా CSP పాయింట్ మరియు అన్ని రకాల ఆన్‌లైన్ సర్వీసులు 9550684711 [G-597256]

■గణేష్ నాగకుటీర పరిశ్రమ తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయుమిషన్‌లు కలవు. ముడి సరుకు మేమేఇస్తాం,తయారు అయినవి మేమే కొంటాం. నల్లచెరువు, 7వలైను, గుంటూరు. ✆95056 88898 [G-597340]

■ మైనపువత్తులు తయారు చేసి రోజూ 2700/– సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం, కొంటాం. నో చార్జెస్. శ్రీనివాస కేండిల్స్ & డాల్స్. ఫోన్ : 73583 34171 / 99404 68903 [V- 596885]

■తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040–40021822. [H-618886]

■నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ – ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర।। రేవతి – 91339 44326 & 91339 39826. [R-168]

GOLD FINANCE

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర।। ✆ 9642796420, 9642796421 [O-595421]

కొవ్వొత్తుల తయారి

■శ్రీనివాస క్యాండిల్స్, మార్కాపురం కొవ్వొత్తుల తయారి కోసం అవసరమైన అచ్చు, మైనం మేమే అమ్ముతాం తయారైన క్యాండిల్స్ మేమే కొంటాం సంప్ర।। ✆ 76609 89825 [O-592892]

MARRIAGE SERVICES

■శ్రీదత్తసాయి మ్యారేజ్ లింక్స్ (హిందువులకు మాత్రమే) వధు, వరుల పూర్తి వివరములతో సంప్రదించవలెను.రిజిస్ట్రేషన్‌ఫీజు లేదు. సంప్ర।। కె.చంద్రబాబు, నెల్లూరు. సెల్: 89773 40504. [N-6952]

■అన్ని కులల వారికి మొదట, రెండవ సంబంధములు కుదుర్చబడును. రెండవ వివాహములు ప్రత్యేకంగా చూడబడును. సంప్ర।। సాయిశ్రీ మ్యారేజ్‌బ్యూరో. 9000351022, 8333055051 [G-597328]

వధువులు కావలెను

■కమ్మ, 24/5.4, ఆస్థి 4ఎకరాల భూమి 10th సొంతంగా హోటల్ నడుపుతున్న వరునికి అదే కులానికి చెందిన కట్నం ప్రసక్తి లేని వధువు కావలెను. 9441211749, 08645–255552 [G-611916]

PEST CONTROL

■చెదపురుగుల నివారణ 12సం।।ల గ్యారెంటీ అనుభవజ్ఞులచే ఆఫీసులకు, అన్ని బిల్డింగ్‌లకు సర్వీస్ ఇవ్వబడును. సదరన్ పెస్ట్ కంట్రోల్. 9848131213, 9182967422 [G-597354]

CELL PHONE SERVICES

■సొంతంగా షాపు పెట్టుకునే విధంగా సెల్‌ఫోన్ రిపేరు రెండు నెలలలో తెలుగులో నేర్పబడును. 100%ప్రాక్టీస్. సచిన్ సెల్ టెక్నాలజీస్, బ్రాడీపేట, 3వలైను. గుంటూరు 9849807659 [G-597314]

ASTROLOGY

■జరిగింది, జరగబోయేది, జరగబోతుంది, ప్రేమ, కోర్టు, కుటుంబ ఏ సమస్యలు ఉన్న ముఖం చూసి జ్యోతిష్యం చెప్పబడును. సంప్ర : రాజు కోయ దొర, ట్రంక్‌రోడ్డు, ఒంగోలు ✆ 97048 34306 [B-0049]

ఉచిత సంతాన క్యాంప్

■ఉచిత సంతాన సాఫల్య క్యాంప్ తేది: 15–08–17 మంగళవారం ఉ।। 9గం।।నుండి సా।। 4గం।।లు వరకు మణిపాల్ ఫెర్టిలిటి హాస్పిటల్, సుందరయ్య భవన్‌రోడ్, ఒంగోలు. అపాయింట్‌మెంట్‌కు సంప్ర।। ✆ 90006 12330, 93307 73376 [O-595417]

సొసైటి రిజిస్ట్రేషన్స్

■స్వచ్ఛంద సేవ సంస్థలు, ఎడ్యుకేషనల్ సొసైటి, ట్రస్టు ఫౌండేషన్స్, ఫరమ్స్, 12A, 80G, గ్రాంట్స్ అప్లికేషన్, జనరల్ స్టోర్స్ ఆడిట్స్, మినిట్స్ (minutes) సంప్ర।।✆ 9705355619 [O-595424]

AGRI BUSINESS

■మా వద్ద మేలుజాతికి చెందిన * శ్రీ గంధం, ఎర్ర చందనం * టేకు * మలబారు మొక్కలు లభించును. ✆ 96188 93279, 85001 10456 [B-522]

XEROX MECHINES

■Konica Minolta, Keysara (Brand New) Canon (RC) A4, A3 Black & White, Colour మిషన్స్‌పై ఇండిపెండెన్స్‌డే సందర్భంగా స్పెషల్ డిస్కౌంట్ కలదు. Wanted Resallers. Sree Raama Sai Office Solutions Pvt. Ltd, Xerox Mechines Sales & Service. కామయ్యతోపు సెంటర్, విజయవాడ.✆ 92464 99456, 9248385555. [B-884172]

AYURVEDIC

■దాంపత్య సమస్యా?వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! మా ఆ యుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కి ప్రత్యేకం. 8885808066. [H-693384]

Wanted

■ప్రముఖ Storeking సంస్థ నందు పనిచేయుటకు సేల్స్ ఆఫీసర్స్ (M/F) కావలెను. Q:డిగ్రీ–PG. స।। ✆ 90304 34382, 81218 30082, ఒంగోలు. [O-595265]

■ప్రముఖ VR న్యూస్ ఛానల్ నందు పనిచేయుటకు అనుభవంగల స్క్రిప్ట్‌రైటర్స్, కెమెరామెన్స్, కంప్యూటర్ ఆపరేటర్స్(తెలుగు టైపింగ్ తప్పనిసరి) కావలెను. ✆ 98850 94367 [O-595260]

■ప్రముఖ SJK సంస్థలో పనిచేయుటకు అర్జంట్‌గా కావలెను. సె।।గార్డ్స్, బి.టెక్/ డిప్లమో I.T.I., 10thtoPG అర్హత గల వారికి జాబ్స్ కలవు. ✆ 7287017349, ఒంగోలు. [O-595262]

■VJ సంస్థ నందు-ఒంగోలు ఏరియాలో పనిచేయుటకు హాస్టల్ వార్డెన్స్ (M)& సె।।గార్డ్స్ వెంటనే కావలెను. Q:10th/ ఆపైన. A: 30సం।। –45సం।। వరకు సంప్ర।। ✆ 94924 41285 [O-595261]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

■ఒంగోలు, దోర్నాల పరిసరాలలో పనిచేయుటకు ల్యాబ్‌టెక్నీషియన్స్ మరియు కొత్తపట్నం మండలంలో హెల్త్ వాలంటీరు కావలెను. ఆసక్తికల్గిన వారు తే. 14–8–2017 ఉ।। 11.00 గం।।లకు సర్టిఫికేట్లుతో హాజరు కావలెను. అనుభవంనుబట్టి జీతం కలదు. గౌతమి ఫౌండేషన్ శ్రీనగర్ కాలనీ 1వ లైను. ఒంగోలు. ✆ 08592–236899, 94908 59167 [O-595419]

■నూతనంగా ప్రారంభించబడిన ద్విబాషా దినపత్రిక దిఫోటోక్రానికల్ నందు పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, యాడ్ మేనేజర్లు కావలెను ✆ 96662 01303, 95056 96160 [O-595257]

■ నిరుద్యోగులైన యువతీ, యువకులకు, మహిళలకు మీ ఇంటి వద్దనే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందే మిషనరీ కలదు. మీరు తయారుచేసిన సరుకు మేమే కొంటాం. అగ్రిమెంట్ కలదు. ✆ 78936 45868, విజయవాడ [B-609288]

■ప్రముఖ స్వచ్ఛంద సంస్థ నందు పనిచేయుటకు జిల్లాలోని అన్ని మండలాలకు ఫీల్డ్ అసిస్టెంట్లు కావలెను. మీ సొంత మండలంలోనే పనిచేసుకొనే అవకాశం.M/F ఆకర్షణీయమైన జీతం.✆ 95533 51289 [G-550593]

■పాస్టర్స్ కావలెను. నరసరావుపేట నందు సేవ చేయుటకు సేవాభావం ఆత్మలభారం కష్టపడి ప్రభువు పనిచేసేతత్వం కలిగిన సేవకులు కావలెను. 91213 87073, 93941 00548 [G-609584]

■ గుంటూరు జిల్లా, దాచేపల్లి ఏరియా, ప్రముఖ సిమెంటు ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డులుగా పనిచేయుటకు డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అనుభవం గల సె।। గార్డ్స్ కావలెను. Q: 10th + ✆ 9640141999. [B-599159]

■వంటమనిషి కావలెను : నెల్లూరు ప్రకాశ్ నగర్‌లో పనిచేయుటకు 35 సం।।ల లోపు వయ స్సు గల బ్రాహ్మణ, ఆర్యవైశ్య వంట మనిషి కావ లెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. తమ కుటుంబం ఉండుటకు వసతి కలదు. బ్రాహ్మణ, ఆర్యవైశ్యులు మాత్రమే. సంప్ర : 99495 56556. [NA-93]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040–66207272 [H-693227]

విద్యార్థుల సమస్యలు పట్టవా.?

ప్రభుత్వ తీరుపై పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ ధ్వజం



సమావేశంలో మాట్లాడుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ

ఒంగోలు టౌన్ : 'ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు దాటింది. విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించలేదు. ఇలాంటి తరుణంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి. అయితే ప్రస్తుత సీఎం చంద్రబాబుకు నంధ్యాల ఉప ఎన్నిక తప్పితే విద్యార్థుల సమస్యలు పట్టడం లేదు' అని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రామకృష్ణ ధ్వజమెత్తారు. శనివారం ఒంగోలు వచ్చిన ఆయన.. స్థానిక పీడీఎస్‌యూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఒకవైపు రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మారుస్తానంటున్న చంద్రబాబు ప్రభుత్వం.. మరోవైపు జీఓ నంబర్ 14, 29 ద్వారా పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను మూసివేసుకుంటూ పోతోందని విమర్శించారు. పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను మూసివేసి విద్యార్థులకు విద్య అందకుండా చేస్తే రాష్ట్రం నాలెడ్జ్ హబ్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా యూనివర్శిటీల్లో ఉన్న వేలాది పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వం ఉన్నత విద్యను కూడా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. రాజధాని పేరుతో అమరావతిలో సేకరించిన వేలాది ఎకరాల భూముల్లో ఒక్క ఎకరా కూడా ప్రభుత్వ విద్యాసంస్థకు కేటాయించని విషయాన్ని గుర్తు చేశారు. 1994లో ఇచ్చిన జీఓ నంబర్ 1ని పునరుద్ధరిస్తూ సెల్ఫ్ ఫైనాన్స్ అండ్ ఇండిపెండెంట్ స్కూల్ యాక్ట్‌ను ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం తీసుకొచ్చి మొత్తం విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు సిద్ధమైందన్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు నూతన విద్యా విధానం పేరిట దేశాన్ని కాషాయీకరణగా మారుస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు విద్యను కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న విద్యావ్యతిరేక విధానాలను ఎండగడుతూ విద్యార్థులు ఉద్యమించాలని రామకృష్ణ పిలుపునిచ్చారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.రాజశేఖర్ మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల సమయంలో జిల్లాకు యూనివర్శిటీ మంజూరు చేస్తామంటూ చంద్రబాబు ప్రకటించారని, అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతున్నా యూనివర్శిటీ ఊసే ఎత్తడంలేదని విమర్శించారు. జిల్లాకు మంజూరైన ట్రిపుల్ ఐటీని పక్క జిల్లాకు తరలించినప్పటికీ ఇక్కడి ప్రజాప్రతినిధులకు చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. విలేకరుల సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎం.ధన్‌రాజు, నాయకులు ఏ పవన్, వీ జీవన్, ఎస్కే రజాక్, సీహెచ్ చరిత, ఎం.సాయివిద్య పాల్గొన్నారు.

కొనసాగించాలా.. వద్దా..?

- అమృతహస్తంపై ప్రభుత్వం పునరాలోచన
- పథకం అమలుపై అభిప్రాయ సేకరణ
- దాని ఆధారంగా నిర్ణయం

ఒంగోలు టౌన్ :

అన్న అమృతహస్తం పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచనలో పడింది. ఈ పథకాన్ని ప్రారంభించి నెలరోజులు దాటగానే ప్రభుత్వ నిర్ణయంలో మార్పు వచ్చింది. ఈ పథకాన్ని కొనసాగించాలా.. లేదా..? అనే దానిపై జిల్లాల వారీగా అభిప్రాయాలను సేకరిస్తోంది. ముఖ్యంగా జిల్లాల్లోని అధికారపార్టీ ప్రజాప్రతినిధులను పథకం తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకుంటోంది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి నారాయణ శుక్రవారం జిల్లాకు చెందిన కొంతమంది ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో అమృతహస్తం పథకం తీరుతెన్నుల గురించి ఆరా తీశారు. ఈ పథకం అమలుపై రాష్ట్రవ్యాప్తంగా సేకరించే అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని దానిని కొనసాగించాలా.. లేక పాత పద్ధతిలో ముందుకు వెళ్లాలా..? అనేది తేల్చనున్నారు. ఈ పథకం అమలుపై ఎక్కువ శాతం అభ్యంతరాలు తెలియజేస్తే అమృతహస్తం ఒకటిన్నర నెల ముచ్చటగా మారనుంది. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులు, బాలింతలకు ప్రతిరోజూ మధ్యాహ్న భోజనం అందించేందుకు అమృతహస్తం పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించింది. అందులో భాగంగా ప్రకాశం జిల్లాలో గతంలో ఆరు ప్రాజెక్టులకే పరిమితమైన ఈ పథకాన్ని జూలై ఒకటో తేదీ నుంచి మిగిలిన పదిహేను ప్రాజెక్టుల్లో అమలు చేస్తున్నారు. ఈ పథకం అమలుపై ప్రభుత్వం పునరాలోచనలో పడటంతో అటు అధికారులు, ఇటు లబ్ధిదారుల్లో గందరగోళం నెలకొంది.

ఒకటిన్నర నెలైనా బాలారిష్టాలే...

జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 21 ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ ఏడాది జూన్ నాటికి జిల్లాలో 28,205 మంది గర్భిణులు ఉండగా, వారిలో 28,092 మంది అంగన్‌వాడీ కేంద్రాల్లో తమ పేర్లు నమోదు చేసుకున్నారు. అదేవిధంగా 25,081 మంది బాలింతలు ఉండగా, 25,019 మంది బాలింతలు ఉన్నారు. వీరందరికీ గతంలో టేక్ హోమ్ రేషన్ కింద 25 రోజులకు సరిపడే విధంగా నిత్యావసర సరుకులు అందించేవారు. టేక్ హోమ్ రేషన్ కింద గర్భిణులు, బాలింతలకు నెలకు మూడు కిలోల బియ్యం, ఒక కిలో కందిపప్పు, అరలీటర్ వంటనూనె, 16 కోడిగుడ్లు అందించేవారు. అయితే టేక్ హోమ్ రేషన్ కింద తీసుకుంటున్న నిత్యావసర సరుకుల్లో ఎక్కువ శాతం లబ్ధిదారులు వాటిని వినియోగించుకోవడం లేదన్న ఫిర్యాదులు ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో అన్న అమృతహస్తం పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. అప్పటివరకు టేక్ హోమ్ రేషన్ కింద అందిస్తున్న సరుకులను నిలిపివేసి గర్భిణులు, బాలింతలను అంగన్‌వాడీ కేంద్రాలకు పిలిపించి అంగన్‌వాడీల సమక్షంలో మధ్యాహ్న భోజనం పెట్టాలని నిర్ణయించింది.

అవస్థల అమృతహస్తం...

రాష్ట్ర ప్రభుత్వం అన్న అమృతహస్తం పథకాన్ని ఆర్భాటంగా ప్రారంభించింది. అయితే అందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో మాత్రం ఘోరంగా విఫలమైంది. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలకు కూర్చునేందుకు కుర్చీలు, భోజనం చేసేందుకు టేబుళ్లు కూడా లేవు. అనేక అంగన్‌వాడీ కేంద్రాల్లో వారు నేలపై అతి కష్టంగా కూర్చుని అన్న అమృతహస్తం భోజనం చేయాల్సి వస్తోంది. దీంతో ఎక్కువ మంది గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి భోజనం చేసేందుకు ముందుకు రావడం లేదు. స్థానికంగా ఉండేవారి నుంచి కుర్చీలు, టేబుళ్లు స్పాన్సర్ చేయించుకోవాలని అంగన్‌వాడీలకు సూచించారు. అయితే అంగన్‌వాడీలు వాటిని అడుగుతుంటే స్పాన్సర్ చేసేందుకు ముందుకువచ్చేవారి సంఖ్య వేళ్లపైనే లెక్కించవచ్చు. పైపెచ్చు మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బడ్జెట్ ముందుగా విడుదల చేయకుండా అంగన్‌వాడీలే సమకూర్చుకోవాలని సూచించడంతో అమృతహస్తం అవస్థల పథకంగా మారింది.

ఏరోజుకారోజు అంగన్‌వాడీలు కూరలకు సంబంధించి కొనుగోలు చేయడం కష్టతరంగా మారుతోంది. దానికితోడు అంగన్‌వాడీ కేంద్రాలకు అందించే కోడిగుడ్లలో కూడా ఎలాంటి మార్పు లేకుండా గోలీ సైజు సరఫరా చేశారు. వాటిలో కూడా కొన్ని మురిగిపోయినవి ఉంటున్నాయి. ఒక్కో కోడిగుడ్డు 50 గ్రాముల బరువు ఉండాల్సి ఉంటే, అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసేవి 20 నుంచి 25 గ్రాముల బరువు ఉంటున్నాయి. ఈ పథకం కింద అందించే పాలు కూడా నాణ్యత లేకపోవడంతో అనేకచోట్ల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పథకం అమలుపై ప్రభుత్వం పునరాలోచనలో పడింది.

బ్రిటీష్ కాలం నుంచి బానిస బతుకులే



నగరంలో ప్రదర్శన నిర్వహిస్తున్న వీఆర్‌ఓలు



సమావేశంలో ప్రసంగిస్తున్న సంఘ రాష్ట్ర అధ్యక్షుడు భక్తవత్సలనాయుడు

ఒంగోలు టౌన్ :

గతంలో కరణాలు, మునుసుబులు, గ్రామసేవకులుగా పనిచేసి ప్రస్తుతం వీఆర్‌ఓలుగా చలామణి అవుతున్నవారంతా బ్రిటీష్ కాలం నుంచి బానిస బతుకులనే అనుభవిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు జీ భక్తవత్సలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖలో పనిభారం ఎక్కువగా ఉన్నప్పటికీ సామాన్య ఉద్యోగులకు లభించే ప్రయోజనాలను కూడా పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ ప్రాంతీయ సమావేశం శనివారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న భక్తవత్సలనాయుడు మాట్లాడుతూ గౌరవ వేతనం పేరుతో కరణాల నుంచి గ్రామాధికారుల వరకు ప్రజలకు సేవలందిస్తూ వస్తున్నారన్నారు. రాష్ట్రంలో గ్రామ రెవెన్యూ సహాయకుల నుంచి గ్రామ రెవెన్యూ అధికారులుగా పదోన్నతులు పొందిన వారికి సీపీఎస్ పెన్షన్ విధానం అమలు చేయడం దారుణమన్నారు. గత సర్వీసును పరిగణనలోకి తీసుకుని సీపీఎస్ నుంచి గ్రామ రెవెన్యూ అధికారులను మినహాయించాలని డిమాండ్ చేశారు. తమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వంతో మాట్లాడి పదకొండు జీఓలను సాధించుకున్నామన్నారు. సెప్టెంబర్‌లో ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖామంత్రి, సీసీఎల్‌ఏలను కలిసి సీపీఎస్ నుంచి పదోన్నతులు పొందిన గ్రామ రెవెన్యూ అధికారులను మినహాయించాలని కోరనున్నట్లు తెలిపారు.

వీఆర్‌ఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భక్తవత్సలనాయుడు

జీవితకాలం ధారబోసినా చివరికి మిగిలేది జీరో...

గ్రామ రెవెన్యూ అధికారులుగా జీవితకాలం ధారబోసినా రిటైర్డు అయ్యేనాటికి మిగిలేది జీరో అని రాష్ట్ర సబ్ కమిటీ కన్వీనర్ సీహెచ్ సురేష్‌బాబు ఆవేదన వ్యక్తం చేశారు. జీఓ నంబర్ 39 ప్రకారం గ్రామ రెవెన్యూ అధికారులుగా పదోన్నతులు పొందిన వారికి పాత సర్వీసును కలపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకులుగా పనిచేస్తూ ఐదేళ్లకు పైబడి సర్వీసు ఉండి తగిన విద్యార్హతలు ఉన్నవారికి గ్రామ రెవెన్యూ అధికారులుగా పదోన్నతులు కల్పించారన్నారు. కానీ, పదోన్నతి పొందిన తరువాత గ్రాట్యుటీ సౌకర్యం కోల్పోవడం జరిగిందన్నారు. గత సర్వీసు కాలం ఉన్నా దానిని పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల రిటైర్డు అయినా, చనిపోయినా పెన్షన్ లేకుండా పోతోందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని అనేకమంది రిటైర్డవారి కుటుంబాలు ఎలాంటి పెన్షన్ లేకుండా ఇబ్బంది పడుతున్నాయన్నారు. గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ జిల్లా అధ్యక్షుడు పీ రాము, ప్రధాన కార్యదర్శి వైపీ రంగయ్య మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారులను సీపీఎస్ నుంచి మినహాయించేంత వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందరూ ఐక్యంగా ఉండి న్యాయమైన హక్కులు సాధించుకుందామని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కే ఆంజనేయకుమార్, రాష్ట్ర కార్యదర్శి ఎం.సత్యనారాయణరావు, ప్రకాశం జిల్లా నాయకులు కందిమళ్ల వీరాంజనేయులు, వాడా మనోహర్‌రెడ్డి, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డీ వెంకటరమణయ్య, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు రాఘవులు, చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ప్రదర్శన...

గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ ప్రాంతీయ సమావేశం సందర్భంగా నగరంలో ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఆర్‌డీఓ కార్యాలయ ఆవరణలోని సంఘ కార్యాలయం నుంచి ప్రదర్శనగా బయలుదేరి కలెక్టరేట్ మీదుగా అంబేడ్కర్ భవన్ వరకు సాగింది. ఈ ప్రదర్శనలో రాష్ట్ర నాయకులు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తూర్పుగోదావరి జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలను

ఘనంగా నిర్వహించాలి

పౌర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పార్వతి

ఒంగోలు కల్చరల్ :

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమై 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించాలని పౌర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పి.పార్వతి జారీచేసిన ఆదేశాలు శనివారం జిల్లా కేంద్రానికి చేరాయి. ఆ ఆదేశాల ప్రకారం... నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు 50వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను స్వర్ణోత్సవాలుగా ఘనంగా నిర్వహించాలి. సర్వశిక్షా అభియాన్, పాఠశాల విద్యాశాఖ తోడ్పాటుతో ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో పలు పోటీలు నిర్వహిస్తారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పోటీలు జరుగుతాయి. 4–5 తరగతుల వారిని సబ్ జూనియర్లుగా, 6–7 తరగతుల వారిని జూనియర్లుగా, 8, 9, 10 తరగతుల విద్యార్థులను సీనియర్లుగా పరిగణిస్తారు. ఏయే అంశాలపై పోటీలు నిర్వహించాల్సింది కూడా డైరెక్టర్ జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. స్కూలు స్థాయి పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లా గ్రంథాలయ సంస్థ బహుమతులు అందజేస్తుంది. మండల స్థాయి పోటీలు అక్టోబరు 6న, జిల్లా స్థాయి పోటీలు 13న, రాష్ట్రస్థాయి పోటీలు 27న నిర్వహిస్తారు. మండల, జిల్లాస్థాయి పోటీల్లో గెలుపొందిన వారికి మెరిట్ సర్టిఫికెట్లు అందజేస్తారు. రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన వారికి ట్యాబులను బహుమతులుగా అందిస్తారు. ఎక్కువమంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించిన పాఠశాలలకు ప్రాధాన్యతా క్రమంలో రూ.50 వేలు, రూ.25 వేలు, రూ.10 వేల విలువైన పుస్తకాలు అందజేస్తారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, లాంగ్వేజీ పండిట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లకు కూడా పలు పోటీలు నిర్వహించి విజేతలకు ట్యాబులను బహుమతులుగా ఇస్తారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పోటీల్లో పెద్దసంఖ్యలో పాల్గొనేలా జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, విస్తృత ప్రచారం నిర్వహించాలని పౌర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ ఆదేశించారు.

గ్రంథాలయ శాస్త్రపిత రంగనాథన్‌కు ఘన నివాళి...



రంగనాథన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రంథాలయ సంస్థ కార్యదర్శి, సిబ్బంది

గ్రంథాలయ శాస్త్రపితగా పేరొందిన డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ 126వ జయంతి కార్యక్రమాన్ని శనివారం స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సజ్జా మధుసూదనరావు అధ్యక్షత వహించి మాట్లాడారు. రంగనాథన్ గ్రంథాలయ రంగానికి చేసిన సేవలను కొనియాడారు. రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠకులకు అత్యుత్తమ సేవలందించేందుకు గ్రంథపాలకులు, సిబ్బంది కృషి చేయాలని మధుసూదనరావు కోరారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమై 50 సంవత్సరాలు పూర్తయినందున స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని గ్రంథాలయ శాఖ డైరెక్టర్ పార్వతి ఆదేశాల మేరకు పాఠశాలల విద్యార్థులకు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో పలు పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కప్పగంతుల శ్రీకృష్ణ, జిల్లాలోని గ్రంథపాలకులు పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడి అరెస్టు

చీరాల రూరల్ : బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడితో పాటు అతడికి సహకరించిన మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు స్థానిక వన్‌టౌన్ సీఐ వి.సూర్యనారాయణ శనివారం రాత్రి తెలిపారు. వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం పంచాయతీ జగన్నాథపురానికి చెందిన బాలికపై అదే ప్రాంతానికి చెందిన శవనం గోపి గత నెల 25న లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సీఐ.. నిందితుడైన గోపి, అతడికి సహకరించిన చినగంజాంకు చెందిన బి.ప్రభుదాసు అతని భార్య రమణమ్మను అరెస్టు చేశారు.

ప్రయోగశాలల కోసం దరఖాస్తులు ఆహ్వానం

ఒంగోలు: పాఠశాల స్థాయి నుంచి విద్యార్థుల్లో విజ్ఞానశాస్త్రంపై మక్కువ, అవగాహన, నూతన ఆలోచనలు రేకెత్తించేందుకు భారత ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో అటల్ ఇన్నోవేటివ్ మిషన్ పథకం ప్రారంభించింది. దీని ద్వారా అటల్ టింకరింగ్ ప్రయోగశాలలు ఏర్పాటు చేసేందుకు దృష్టిసారించిందని సర్వశిక్షా అభియాన్ జిల్లా ప్రాజెక్టు అధికారి ఎంవీ సుధాకర్ తెలిపారు. 6 నుంచి 10 తరగతుల విద్యార్థులు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ప్రభుత్వ ద్రవ్యసహాయం పొందే, ప్రభుత్వ ద్రవ్య సహాయం పొందని ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ పాఠశాలలు తమ పాఠశాల వివరాలను ఎన్ఐటిఐ.జిఓవి.ఇన్ అనే వెబ్‌సైట్‌లో 15వతేదీలోగా అప్‌లోడ్ చేయాలని కోరారు.

మహాలక్ష్మి అమ్మవారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ఒంగోలు కల్చరల్: స్థానిక కొత్తపట్నం బస్టాండ్ రోడ్డులోని మహాలక్ష్మి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, నాగసత్యలత దంపతులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సీహెచ్ శ్రీనివాసులు, సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ ఏ మురళీమోహన్, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ బి. రమేష్‌నాయక్ హాజరయ్యారు.

రక్తదానం అభినందనీయం

ఒంగోలు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదానం చేయడం అభినందనీయమని మాజీ సైనికుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు నెప్పలి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక ఆంధ్రాబ్యాంకు మెయిన్ బ్రాంచిపైన ఉన్న కాన్ఫరెన్స్‌హాలులో రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రస్తుతం బ్యాంకుల్లో పనిచేస్తున్న ఆల్ ఇండియా ఎక్స్ మిలటరీ బ్యాంకర్ల ఫెడరేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. ఆంధ్రా బ్యాంకు మెయిన్ బ్రాంచి మేనేజర్ సుబ్రహ్మణ్యశాస్త్రి, బ్యాంకర్లు రక్తదానం చేశారు.

న్యాయం కావాలని మౌనపోరాటం

కందుకూరు అర్బన్: కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్డు సాయినగర్ 5వ లైన్‌లో మౌనిక అనే మహిళను అత్తామామ ఇంటి నుండి గెట్టివేయడంతో మౌనపోరాటానికి దిగింది. ఈ సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే..పొన్నలూరు మండలం రావులకొల్లు గ్రామానికి చెందిన పాలడుగు మాలకొండయ్య, సరసమ్మ కూమార్తె మౌనికను, ఆదే గ్రామానికి చెందిన పూనాటి బ్రహ్మయ్య కుమారుడు ప్రవీణ్‌కు ఇచ్చి ఐదేళ్ల క్రితం వివాహమైంది. అయితే వివాహం జరిగిన నెలరోజులకే భార్యభర్తల మధ్య విభేదాలు రావడంతో మౌనికను భర్త, అత్తామామలు కొట్టి పుట్టింటికి పంపించారు. కందుకూరులో ఉంటున్న భర్త కోసం శనివారం మౌనిక ఇంటికి రాగా అత్తామామలు కొట్టి మెడబట్టి బయటకు గెట్టివేశారు. దీంతో న్యాయం కోసం భర్త ఇంటి గేటు ముందు మౌనపోరాటం దిగింది.

చెట్లు నరికితే ఎన్నో అనర్థాలు

– గిద్దలూరు డీఎఫ్ఓ ఖాదర్‌బాష


వ్యాసరచన పోటీ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ఒంగోలు సబర్బన్: చెట్లు నరకడం వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయని గిద్దలూరు ఎఫ్ఓ ఎస్‌కే ఖాదర్‌బాష అన్నారు. వనం–మనం కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీసాయి పబ్లిక్ స్కూలులో శనివారం మొక్కల పెంపకంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులచేత మొక్కలు నాటించారు. అనంతరం చెట్లు కొట్టడం వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. మొక్కలు పెంపకం, వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి క్షుణ్ణంగా విపులీకరించారు. అనంతరం ఒంగోలు సామాజిక అటవీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక జవహర్ నవోదయ పాఠశాలలో విద్యార్థుల చేత మొక్కలు నాటించారు. అనంతరం స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని సత్యసాయి స్కూలులో కూడా మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు 'చెట్లు కొట్టకుండా బతుకు లేదా' అన్న అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీ పరీక్షలో ప్రతిభ కనిబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పోటీలో ఎస్‌కె.రహమాన్, డి.మహాలక్ష్మి, ఎస్‌కె.సాధిక్‌లు బహుమతులు దక్కించుకున్నారు. కార్యక్రమాల్లో ఫారెస్ట్ అధికారులు, పాఠశాలల కరస్పాండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలో ఎంపీ విస్తృత పర్యటన


నూతన వధూవరులను అభినందిస్తున్న ఎంపీ వైవీ సుబ్బారెడ్డి

ఒంగోలు అర్బన్ : ఒంగోలు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి శనివారం నగరంలో పర్యటించారు. స్థానిక ఎ1 కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వివాహానికి ఎంపీ వైవీ సుబ్బారెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులు వరుణ్‌కుమార్ రెడ్డి, సంధ్యలను అభినందించి ఆశీర్వదించారు. అనంతరం ఇటీవల మరణించిన మాజీ కౌన్సిలర్ చావలి కృష్ణ నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను ఎంపీ పరామర్శించారు. అనంతరం వైఎస్సార్ సీపి నాయకులు పల్లెర్ల పుల్లారెడ్డి తల్లి సీతమ్మ మృతి పట్ల సంతాపం వెలిబుచ్చారు. ఆమె భౌతికఖకాయానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఎంపీతో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు కేవీ రమణారెడ్డి, చుండూరి రవి, నల్లమలపు కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

కొత్తపట్నం: కొత్తపట్నం మండలంలో జరిగిన వివాహ వేడుకలకు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి హాజరయ్యారు. గౌరవరపు శ్రీనివాసరెడ్డి కుమార్తె కిరణ్మయి, భాస్కర్‌రెడ్డిలను ఎంపీ ఆశీర్వదించారు. అనంతరం అల్లూరులో చరణ్, కవితల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అభివృద్ధి కార్యక్రమాలపై కొద్దిసేపు కార్యకర్తలతో మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లంకపోతు అంజిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆళ్ల రవీంద్రారెడ్డి, వీరేపల్లి రామచంద్రారెడ్డి, సర్పంచ్ భర్త మూగ వెంకటేశ్వర్లు, నాటారు తిరుపతిరెడ్డి, తంబి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

మనగుడి కార్యక్రమాలకు శ్రీకారం

గుండాయపాలెం రామాలయంలో ఆలయ శుద్ధి


గుండాయపాలెం రామాలయంలో ఆలయ శుద్ధిలో పాల్గొన్న భక్తులు

ఒంగోలు కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మనగుడి కార్యక్రమాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఒంగోలు మండలం గుండాయపాలెంలోని రామాలయంలో ఆలయ శుద్ధి నిర్వహించారు. ఆలయాన్ని శుభ్రం చేయడంతో పాటు పూజా పాత్రలను శుభ్రం చేశారు. ఆలయాన్ని మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. ఆలయ పూజారి చిన్నయ్య, స్వామి శివానంద ఆశ్రమ నిర్వాహకులు కె. స్వాములు, రఘునాథథావు పాల్గొన్నారు. ప్రోగ్రాం అసిస్టెంట్ రావినూతల రామకృష్ణ పర్యవేక్షించారు. ఆదివారం నగరోత్సవం నిర్వహిస్తారు. . అలాగే 14వ తేదీన స్థానిక దిబ్బలరోడ్డు రామాలయంలో గో పూజ , ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించనున్నామని, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ మల్లెల శ్రీహరి కోరారు.

రజకులకు వైఎస్సార్ సీపీ అండ

ఒంగోలు అర్బన్ : వైఎస్సార్‌సీపీ రజకులకు అండగా ఉంటుందని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. రజక రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో రజకులు ఎంపీని కలిసారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే అంశంపై కేంద్ర మంత్రితో మాట్లాడినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోటికలపూడి జయరాం, ఇతర సభ్యులు వేములపాటి ప్రసాద్, చీమలదిన్నె వెంకట్రావు, గోపి, ఇనకొల్లు సురేష్, మార్టూరి శ్రీను, వేణు ఉన్నారు.

శిద్దాకు కేంద్రమంత్రి సుజనాచౌదరి శుభాకాంక్షలు

ఒంగోలు: కేంద్ర శాస్త్ర సాంకేతిక శాక మంత్రి సుజనాచౌదరి శనివారం ఒంగోలు చేరుకుని మంత్రి శిద్దాను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం 11గంటలకు స్థానిక ఆయన హెలికాప్టర్‌లో ఒంగోలు చేరుకున్నారు. ఆయనను మంత్రి శిద్దా కుమారుడు సుధీర్, ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి స్వాగతం పలికారు. అక్కడ నుంచి కారులో మంత్రి శిద్దా ఇంటికి చేరుకుని మంత్రి శిద్దా రాఘవరావుకు జన్మదిన, షష్ట్యబ్ది వేడుక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట విజయవాడ ఎంపీ కేశినేని నాని, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, కరూర్ వైశ్యా బ్యాంకు డైరెక్టర్ శ్రీనివాస్, సివిల్ సప్లయిస్ డైరెక్టర్ మన్నం శ్రీధర్, ఆర్.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అనంతరం కేంద్రమంత్రి స్థానిక సంతపేటలోని సీనియర్ నాయకులు పాటిబండ్ల గోపాల స్వామిని కలుసుకుని ఆయన్ను పరామర్శించారు. అనంతరం హెలికాప్టర్‌లో విజయవాడ బయల్దేరి వెళ్లారు.

తృటిలో తప్పిన ప్రాణాపాయం

ఒంగోలు క్రైం : ఒంగోలు ఉత్తర బైపాస్ సమీపంలో శనివారం ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.. ముందు వెళ్తున్న లారీని ఢీకొంది. ఈ లారీని వెనుక వచ్చిన మరో లారీ ఢీకొట్టింది. ఈ రెండు ఘటనల్లో బస్సులోని ప్రయాణికులు, రెండు లారీల్లోని సిబ్బంది స్వల్ప గాయాలు మినహా ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. వివరాలు.. త్రోవగుంట వైపు నుంచి ఓ లారీ ఒంగోలు వైపు వస్తోంది. దాని వెనుక ఉన్న ట్రావెల్స్ బస్సు ముందు వెళ్తున్న లారీని ఢీకొంది. ఇది గమనించని మరో లారీ వెనుక నుంచి ముందు వెళ్తున్న లారీని ఢీకొంది. మూడు వాహనాలు నిదానంగా వస్తున్నందున బస్సులోని ప్రయాణికులు, లారీల్లోని సిబ్బందికి ఎలాంటి ప్రాణాపాయం తప్పింది. స్వల్ప గాయాలతో బయట పడటంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

వైభవంగా ఆదిశంకరాచార్య విగ్రహ ప్రతిష్ఠాపన



ఒంగోలు కల్చరల్: జగద్గురు ఆదిశంకరాచార్యస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనను శనివారం స్థానిక బాపూజీ గో సంరక్షణ సంఘంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. వేదమంత్రాలతో, శాస్త్రోక్తంగా విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో చిన్మయా మిషన్ స్వామిజీలు శీలానందయ మాతాజీ, హృషీకేశ్ చైతన్య పాల్గొన్నారు. చలువాది బ్రహ్మయ్య, హనుమంతరావు, శ్రీనివాసరావు, కామేశ్వరరావు, పి. రాంబాబు, చలువాది నాగేశ్వరరావు, గో సంఘం ప్రతినిధులు పర్యవేక్షించారు.

ముగిసిన శ్రీగిరి పవిత్రోత్సవాలు

–శ్రీవారికి పూలంగి సేవ



ఒంగోలు కల్చరల్: స్థానిక శ్రీగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం ప్రారంభమైన పవిత్రోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయి. కార్యక్రమాల్లో భాగంగా శ్రీవారికి పూలంగి సేవతోపాటు విశేష స్నపన తిరుమంజనం, పంచామృత అభిషేకం నిర్వహించారు. విష్వక్సేన ఆరాధన, కుంభనివేదన, ప్రాయశ్చిత్త హోమం, నిత్య హోమం, సర్వదైవత్య హోమం, పూర్ణాహుతి సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఆలూరు వెంకట రమణారావు పర్యవేక్షించారు.

రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1 రక్త సంబంధం లేదా వారసత్వం ద్వారా పౌరసత్వాన్ని పొందడాన్ని ఏమంటారు?
1) జస్‌సోలి 2) జస్ సాంగ్యునిస్
3) హెరిడిటరీ 4) హెరిటోజనిస్

2 భారత రాజ్యాంగంలో ఓట్-ఆన్-అకౌంట్ గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 112 2) 113 3) 116 4) 117

3 అవిశ్వాస తీర్మానంపై సభ్యులు వేసే ఓటును ఏమంటారు?
1) కాన్ఫిడెన్స్ ఓటు 2) సపోర్టింగ్ ఓటు
3) బిలీవబుల్ ఓటు 4) ట్రస్ట్ ఓటు

4 'పార్లమెంట్ 'రిసెస్'లో ఉంది' అంటే..?
1) పార్లమెంట్ సమావేశంలో ఉంది
2) పార్లమెంట్ సమావేశంలో లేదు
3) లోక్‌సభ ఎన్నికల సందర్భం
4) లోక్‌సభ రద్దయి ఉండటం

5 దేని గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'సెఫాలజీ' అంటారు?
1) ఎన్నికలు
2) నేరమయ రాజకీయాలు
3) రాజకీయాలు 4) రాజకీయ పార్టీలు

6 ఏదైనా అంశంపై శాసనం చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరడం అనేది ఏ విధానానికి సంబంధించింది?
1) కమ్యూనిస్ట్ ప్రభుత్వ విధానం
2) నియంతృత్వ ప్రభుత్వ విధానం
3) రాచరిక ప్రభుత్వ విధానం
4) ప్రత్యక్ష ప్రజాస్వామ్య విధానం

7 'స్నాప్ పోల్' అనేది ఏ తరహా ఎన్నిక?
1) సాధారణ ఎన్నిక 2) ఉప ఎన్నిక
3) మధ్యంతర ఎన్నిక 4) పైవేవీకావు

8 రాజకీయ పార్టీలు జారీ.చేసే 'విప్' స్వభావం ఎలాంటిది?
1) ఆజ్ఞాపరమైంది 2) విన్నపం లాంటిది
3) మర్యాద పూరితమైంది
4) తిరస్కరణపరమైంది

9 ప్రతిపక్షాలు 'టోకెన్ కోత' పేరుతో కోత తీర్మానాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ప్రతిపాదిత బడ్జెట్‌లో ఎంత తగ్గించాలని కోరవచ్చు?
1) రూ. 1 2) రూ. 100
3) ప్రతిపక్ష పార్టీ నిర్ణయించిన మొత్తం
4) అధికార పార్టీ నిర్ణయించిన మొత్తం

1 యుద్ధం లాంటి అత్యవసర సందర్భంలో ప్రభుత్వానికి అవసరమైన ఖర్చుకు పార్లమెంట్ నామమాత్రపు అనుమతితో చేసే వ్యయాన్ని ఏమంటారు?
1) ఓట్-ఆన్- క్రెడిట్
2) ఓట్-ఆన్-అడ్వాన్స్
3) ఓట్-ఆన్-ఎమర్జెన్సీ
4) ఓట్-ఆన్-ప్రివెన్షన్

1 'మెయిడ్ ఇన్ స్పీచ్' అంటే..?
1) సుదీర్ఘంగా ప్రసంగించడం
2) ప్రజా ప్రతినిధి పదవీకాలంలో ఒకే ఒకసారి ప్రసంగించడం
3) తొలిసారి ఎన్నికైన వ్యక్తి మొదటిసారి చట్ట సభల్లో ప్రసంగించడం
4) పూర్తి సాక్ష్యాలు చూపుతూ ప్రసంగించడం

1 ప్రశ్నోత్తరాల (క్వశ్చన్ అవర్) సమయంలో సభ్యులు అడిగే ప్రశ్నలు ఎన్ని రకాలు?
1) 2 2) 3 3) 4 4) 5

1 పార్లమెంట్ సమావేశాల్లో మధ్యాహ్నం 1 గంటలకు ప్రారంభమయ్యే 'శూన్య సమయం' అనేది?
1) రాజ్యాంగం ప్రకారం అవతరించింది
2) పార్లమెంట్ రూల్స్ ప్రొసిజర్ ప్రకారం అవతరించింది
3) శాసనం ప్రకారం అవతరించింది
4) పార్లమెంట్ స్వతహాగా ప్రారంభించింది

1 కింది వాటిలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి 5 మంది సభ్యుల మద్దతు అవసరం లేనిది ఏది?
1) వాయిదా తీర్మానం
2) సావధాన తీర్మానం
3) అవిశ్వాస తీర్మానం
4) ప్రభుత్వంపై ప్రవేశపెట్టే అభిశంసన తీర్మానం

1 'బఫర్ స్టేట్' అంటే..? 5
1) యుద్ధాన్ని కోరుకునే దేశం
2) శాంతిని కోరుకునే దేశం
3) రెండు పెద్ద దేశాల మధ్య ఉన్న చిన్న తటస్థ దేశం
4) అస్థిర ప్రభుత్వం ఉన్న దేశం

1 రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్ ఏది?
1) 71 2) 72 3) 171 4) 172

1 ఫ్రెంచ్ భాషా పదం 'లేజా ఫేర్' అంటే?
1) ఎక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
2) తక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
3) ప్రభుత్వం లేని దేశం
4) జాతీయ ప్రభుత్వం ఉన్న దేశం

1 'ఒక వ్యక్తిని తనకు తాను వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని బలవంతం చేయరాదు' అనేది..?
1) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
2) డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా
3) డబుల్ జియోపార్డీ
4) ఎక్స్ పోస్ట్ ఫాక్టో లా

1 దక్షిణాఫ్రికాలో నల్ల జాతి వారి పట్ల శ్వేత జాతీయులు ఆధిపత్యం చలాయించడాన్ని ఏమంటారు?
1) డెమోగాగ్ 2) జెనోసైడ్
3) అసీలమ్ 4) అపార్థీడ్

2 'అసైలమ్' అంటే..? 0
1) రాజకీయ బహిష్కరణ
2) దేశ బహిష్కరణ
3) రాజకీయ ఆశ్రయం
4) దేశద్రోహ నేరం

2 ఒకే నేరానికి రెండుసార్లు శిక్షించరాదని ఆర్టికల్ - పేర్కొంటోంది. రాజ్యాంగ పరిభాషలో దీన్ని ఏమంటారు?
1) డబుల్ పనిష్మెంట్
2) డబుల్ జియోపార్డీ
3) డబుల్ జడ్జిమెంట్
4) డబుల్ జస్‌సోలి

2 ద్విసభా విధానం అమల్లో ఉన్న దేశాల్లో బిల్లుల రూపకల్పనలో ఒక సభ పొరపాటును మరో సభ సరిదిద్దటాన్ని ఏమంటారు?
1) కరెక్షన్ ఆఫ్ ది చాంబర్
2) కరెక్షన్ ఆఫ్ ది పారడాక్స్
3) కరెక్షన్ ఆఫ్ ది లాస్
4) కరెక్షన్ ఆఫ్ ది యాక్ట్

2 లోక్‌సభ సమావేశాన్ని స్పీకర్ 'అడ్జర్న్' చేయడం అంటే?
1) తాత్కాలిక వాయిదా
2) నిరవధిక వాయిదా
3) దీర్ఘకాలిక వాయిదా
4) సభకు అధ్యక్షత వహించడం

2 విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విషయంలో పాటించే 'క్రిమిలేయర్' అంటే?
1) బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
2) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
3) బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు
4) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు

2 ప్రజా ప్రభుత్వాన్ని కూలదోసి, మిలిటరీ అధికారాన్ని చేజిక్కించుకుని పరిపాలించే ప్రభుత్వాన్ని ఏమంటారు?
1) మార్షల్ గవర్నమెంట్
2) ఆలిగార్కి 3) మోనార్కి
4) జుంటా ప్రభుత్వం

2 అరిస్టాటిల్ పేర్కొన్న 'కులీన ప్రభుత్వం' (A అంటే..?
1) మేధావుల ప్రభుత్వం
2) సైనిక ప్రభుత్వం
3) అజ్ఞానుల ప్రభుత్వం
4) ప్రజా ప్రభుత్వం

2 ముఖ్యమైన నాయకులు రహస్యంగా నిర్వహించే సమావేశాన్ని ఏమంటారు?
1) సపరేట్ సమ్మిట్ 2) కాన్‌క్లేవ్
3) హైలెవల్ సమ్మిట్ 4) జుంటా సమ్మిట్

2 భారత పార్లమెంటరీ విధానంలో 'సమాంతర ప్రభుత్వం' అని దేన్ని అంటారు?
1) హై కమాండ్
2) ఇన్నర్ కేబినెట్ 3) కిచెన్ కేబినెట్
4) ప్రధానమంత్రి ఆఫీస్ (పీఎంవో)

2 ప్రాథమిక చట్టాల్లోని అంశాలను మార్చడానికి లేదా నూతన అంశాలను చేర్చడానికి రూపొందించే నూతన చట్టాన్ని ఏమంటారు?
1) హెన్రీ -XIII క్లాస్
2) హెన్రీ -XIV క్లాస్
3) హెన్రీ -XX క్లాస్ (
4) హెన్రీ -XVI క్లాస్

3 రాష్ట్రపతి అధికారమైన 'సమన్' అంటే?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
3) పార్లమెంట్‌ను సమావేశపరచడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించడం

3 'మూడో ప్రపంచ దేశాలు' అంటే?
1) అభివృద్ధి చెందిన దేశాలు
2) అభివృద్ధి చెందుతున్న దేశాలు
3) ఆసియా ఖండ దేశాలు
4) ఆఫ్రికా ఖండ దేశాలు

3 'రాజ్యాంగ మౌలిక స్వరూపం' అనే పదాన్ని సుప్రీంకోర్టు తొలిసారిగా ఎప్పుడు ఉపయోగించింది?
1) 1967 2) 1969
3) 1971 4) 1973

30 రాజ్యాంగం లేదా చట్టం ప్రకారం అధికారాన్ని కలిగి ఉండటాన్ని ఏమంటారు?
1) డి ఫాక్టో 2) డి జ్యూర్
3) నామినల్ పవర్ 4) లీగల్ పవర్

3 ఆర్టికల్ - 1 ప్రకారం రాష్ట్రపతి జారీ చేసిన 'ఆర్డినెన్స్' అనేది..
1) శాసన నిర్మాణశాఖ శాసనం
2) కార్యనిర్వాహక శాఖ శాసనం
3) న్యాయశాఖ శాసనం
4) పైవన్నీ

3 న్యాయస్థానాలు తమకు తామే జోక్యం చేసుకుని ఒక అంశాన్ని స్వీకరించి తీర్పు ఇవ్వడాన్ని ఏమని పిలుస్తారు?
1) సుమోటో 2) లోకస్ స్టాండీ
3) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
4) ఆల్ట్రా వైరస్

3 'చట్టం నిర్ధారించిన పద్ధతి' (ప్రొసిజర్ ఎస్టాబ్లిష్డ్ బై లా)ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) అమెరికా 2) ఇంగ్లండ్
3) ఫ్రాన్స్ 4) జపాన్

3 శిక్ష అనుభవిస్తున్న ఖైదీని కొన్ని ప్రత్యేక సందర్భాల్లో కొన్ని షరతులతో తాత్కాలికంగా విడుదల చేయడాన్ని ఏమంటారు?
1) గ్యాలప్ 2) బెయిల్
3) పెరోల్ 4) కండీషనింగ్

3 ఎన్నికల ముందు అధికారంలో ఉన్న పార్టీ వియోజక వర్గాలను తమకు అనుకూలంగా పునర్విభజించుకోవడాన్ని ఏమంటారు?
1) ఫిలిబస్టర్ 2) గెర్రిమాండరింగ్
3) స్పాయిల్ విధానం
4) నాన్-డీలిమిటేషన్

3 పార్టీ ఫిరాయింపులకు సంబంధించి 'ఫ్లోర్ క్రాసింగ్' అంటే?
1) ప్రతిపక్ష పార్టీ నుంచి అధికార పార్టీకి ఫిరాయించడం
2) అధికార పార్టీ నుంచి ప్రతిపక్ష పార్టీకి ఫిరాయించడం
3) మూకుమ్మడిగా పార్టీ ఫిరాయించడం
4) పార్టీని విడిచి నూతన పార్టీని స్థాపించడం

4 'ఫిలిబస్టర్' అంటే? 0
1) చట్ట సభల నియమాలను ఉల్లంఘించడం
2) సభా కార్యక్రమాలకు ఆటంకం కలిగించడం
3) చట్ట సభల్లో సుదీర్ఘంగా ప్రసంగించడం
4) సభ నుంచి వాకౌట్ చేయడం

4 పార్లమెంట్ సమావేశాల కాలం తక్కువగా ఉండి, ఆమోదించాల్సిన బిల్లులు ఎక్కువగా ఉన్నప్పుడు ఎలాంటి చర్చ లేకుండా మూకుమ్మడిగా ఆమోదించడాన్ని ఏమంటారు?
1) రాటిఫికేషన్ 2) గిలిటనింగ్
3) రెడీటన్ 4) యాక్సెప్టెన్సీ

4 'కొన్ని కేసుల్లో న్యాయస్థానాలు పూర్తిగా విచారించి, తీర్పు ఇచ్చిన తర్వాత మళ్లీ పునర్విచారణ చేయకూడదు' అనే భావన?
1) క్యురేటివ్ 2) రెస్ జ్యుడికేటా
3) ప్రివెంటివ్‌నెస్ 4) క్లోజర్

4 'అమికస్ క్యూరీ' అంటే?
1) పిటిషన్ వేసినవారు
2) సాక్ష్యం చెప్పిన వారు
3) కోర్టు సహాయకుడు
4) నేరం మోపబడిన వారు

4 'కమ్యూనిస్ట్ దేశాలకు, ప్రజాస్వామ్య దేశాలకు మధ్య ఇనుప తెర (I ఉంది' అని ఎవరు వ్యాఖ్యానించారు?
1) రూజ్‌వెల్ట్ 2) ఉడ్రోవిల్సన్
3) లెనిన్ 3 4) విన్‌స్టన్ చర్చిల్

4 'ప్రాథమిక హక్కులను ప్రభుత్వం అమలు చేయాలి, పౌరుడు అనుభవించాలి. దీని నుంచి ఎవరికీ మినహాయింపు లేదు' అనే భావనను ఏమంటారు?
1) డాక్ట్రిన్ ఆఫ్ వేవర్
2) డాక్ట్రిన్ ఆఫ్ ఎక్లిప్స్
3) డాక్ట్రిన్ ఆఫ్ సెవరబిలిటీ
4) డాక్ట్రిన్ ఆఫ్ ప్రాస్పెక్టివ్ లా

4 అమెరికాలో అమల్లో ఉన్న 'డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా' అనే పదాన్ని భారత సుప్రీంకోర్టు తొలిసారి ఏ కేసులో ఉపయోగించింది?
1) కేశవానంద భారతీ కేసు (1973)
2) గోలక్‌నాథ్ కేసు (1967)
3) మినర్వా మిల్స్ కేసు (1980)
4) మేనకా గాంధీ కేసు (1978)

4 'రాజ్యాంగబద్ధతావాదానికి (C t సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది ప్రభుత్వానికి అధికారం కల్పిస్తుంది
2) నియంత్రణలు విధిస్తుంది
3) పరిపాలన మార్గదర్శకాలను తెలుపుతుంది
4) పైవన్నీ సరైనవే

4 s 'పునరాయనం' (రీకాల్) అంటే? o
1) సమావేశాలను ఆహ్వానించడం
2) చట్ట సభలను పునరుద్ధరించడం
3) ప్రజా ప్రభుత్వాన్ని పునరుద్ధరించడం
4) ఎన్నికైన ప్రతినిధిని వెనక్కి పిలవడం

4 'మేం ఆజ్ఞాపిస్తున్నాం' అనేది ఏ రిట్‌కు సరైన అర్థ వివరణ?
1) మాండమస్ 2) కో-వారెంటో
3) ప్రొహిబిషన్ 4) సెర్షియోరరీ

5 'బై క్యామరల్ లెజిస్లేచర్' అంటే?
1) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు చట్ట సభలు ఉండటం
2) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు ప్రభుత్వాలు ఉండటం
3) కేంద్ర శాసన నిర్మాణ శాఖలో రెండు సభలు ఉండటం
4) కేంద్రంలో ఒకే పార్టీ రెండుసార్లు అధికారాన్ని చేపట్టడం

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 2	5) 1
6) 4	7) 3	8) 1	9) 2	10) 1
11) 3	12) 2	13) 4	14) 2	15) 3
16) 2	17) 2	18) 1	19) 4	20) 3
21) 2	22) 2	23) 1	24) 1	25) 4
26) 1	27) 2	28) 4	29) 1	30) 3
31) 2	32) 4	33) 2	34) 2	35) 1
36) 4	37) 3	38) 2	39) 1	40) 3
41) 2	42) 2	43) 3	44) 4	45) 1
46) 4	47) 4	48) 4	49) 1	50) 3

2017 ICC Women's World Cup Winner?



N. Vijayender Reddy
Subject expert
Hyderabad

GENERAL AWARENESS

1. Who will become the first female President of the Supreme Court of the United Kingdom on October 2, 2017?
1) Nicola Blackwood
2) Jill Black 3) Brenda Hale
4) Amber Rudd
5) Luciana Berger

2. Which country won the women's cricket world cup in July 2017?
1) Australia 2) England
3) India 4) South Africa
5) New Zealand

3. The United Nations General Assembly created which of the following days as International Day for 'Micro, Small and Medium Enterprises'?
1) April 27 2) May 27
3) June 27 4) July 27
5) August 27

4. Dorgria Kondh tribe is in the news recently. These people live in:
1) Rajasthan 2) Jharkhand
3) Chhattisgarh
4) Odisha 5) West Bengal

5. Which of the following airports is renamed after Pandit Deen Dayal Upadhyaya?
1) Bhopal 2) Gandhinagar
3) Lucknow 4) Ranchi
5) Agra

6. Which of the following companies has acquired eBay India?
1) Amazon 2) Future Group
3) Flipkart 4) Abof
5) Alibaba

7. Park street was renamed Sheikh Mujibur Rahaman Road in April 2017. It is in:
1) Kolkata 2) New Delhi
3) Chennai 4) Mumbai
5) Ranchi

8. Which of the following became the first country in the world to ban metals mining recently?
1) Cuba 2) Honduras
3) Bahamas 4) El Salvador
5) Venezuela

9. The G7 Foreign Ministries Meeting was held in April 2017 in Lucca, a city in:
1) USA 2) Germany
3) Italy 4) France
5) Canada

10. Who is the author of the book "The Flaming Tresses of Draupadi" ?
1) Pratibha Ray
2) Pranab Mukharjee
3) P. Chidambaram
4) M. Veerappa Moily
5) None of these

11. Deoghar airport will be expanded into a world class airport. It is in:
1) Jharkhand 2) Chhattisgarh
3) Haryana
4) Madhya Pradesh
5) Rajasthan

12. Which is the first tiger reserve in India to officially introduce a Mascot?
1) Jim Corbett 2) Kanha
3) Sariska 4) Ranthambore
5) Bandipur

13. The fifth hub of the National Security Guard (NSG) was operationalised recently in the state of:
1) Tamil Nadu 2) Assam
3) Gujarat 4) Karnataka
5) Kerala

14. India-Mongolia military training exercise was held in April 2017 in Mizoram. It is called:
1) Lamitye 2) Ekuverin
3) Maitri
4) Nomadic Elephant
5) Prabal Dostyk

15. Which state government has launched "Operation Durga" to ensure safety of women?
1) Haryana 2) West Bengal
3) Uttar Pradesh
4) Rajasthan 5) Gujarat

16. Which Bollywood actor has launched "Bharat Ke Veer" a web portal and mobile application?
1) Anupam Kher
2) Ajay Devgan
3) Shah Rukh Khan
4) Akshay Kumar
5) Amitabh Bachchan

17. The biennial Thakurani Jatra fesitval of Berhampur was held recently in:
1) Jharkhand 2) Bihar
3) Odisha 4) Uttar Pradesh
5) Punjab

18. What is the minimum capital required for the Wholesale and Long Term Finance (WLTF) banks?
1) Rs. 100 Cr. 2) Rs. 200 Cr.
3) Rs. 500 Cr. 4) Rs. 1000 Cr.
5) Rs. 2000 Cr.

19. The Banks Board Bureau (BBB) has drawn up an elaborate Governance, Reward and Accountability Framework (GRAF) for:
1) Payments Banks
2) Small Finance Banks
3) Public Sector Banks
4) Private Sector Banks
5) None of these

20. Which State has initiated "Tare Zameen Par" Program to enlighten children in naxal-affected areas?
1) Chhattisgarh 2) Jharkhand
3) Madhya Pradesh
4) Bihar 5) Odisha



BANK
POs, Clerks & Groups
Special

21. The Regeneron Science Talent Search Competition is also known as?
1) Green Nobel Prize
2) Science Nobel Prize
3) Alternative Nobel Prize
4) Junior Nobel Prize
5) Jewish Nobel Prize

22. Who is the author of the book "Mr and Mrs Jinnah"?
1) V.K. Cherian 2) Sheela Reddy
3) Douglas Murray
4) Harris Khalique
5) None of these

23. The Centre on Integrated Rural Development for Asia and the Pacific (CIRDAP) has its headquarters in:
1) Jakarta 2) Singapore
3) Dhaka 4) Tokyo
5) Beijing

24. Who took over as the Managing Director and Chief Executive Officer of engineering and construction giant Larsen and Toubro (L & T) on July 1, 2017?
1) Anil Singhvi
2) Subodh Bhargava
3) Bhavish Aggarwal
4) S.N. Subrahmanyan
5) None of these

25. Who has been appointed as Ambassador and Permanent Representative of India to the United Nations Offices in Geneva?
1) Navarang Saini
2) Ranjit Rae
3) Rajiv Kumar Chander
4) Manjeev Singh Puri
5) None of these

26. Cervantes Prize is awarded annually to honor the lifetime achievement of an outstanding writer in which of the following languages?
1) Portuguese 2) Russian
3) Spanish 4) Arabic
5) German

27. Girish Chandra Saxena passed away on April 14, 2017. He was former Governor of:
1) Assam
2) Jammu & Kashmir
3) Bihar 4) Odisha
5) West Bengal

28. The 24th BASIC Ministerial Meeting on Climate Change took place in which of the following cities in April 2017?
1) Shanghai 2) New Delhi
3) Mumbai 4) Beijing
5) Kolkata

29. Which of the following countries is not a member of BASIC?
1) Brazil 2) Australia
3) India 4) China
5) South Africa

30. The Footwear Design and Development Institute (FDDI) is headquartered in:
1) Mumbai 2) Patna
3) Noida 4) Chennai
5) Hyderabad

31. Nicos Anastasiades visited India in April 2017. He is the President of:
1) Cyprus 2) Greece
3) Lebanon 4) Malta
5) Israel

32. Yerevan is in the news recently. It is the capital of:
1) Belarus 2) Armenia
3) Ukraine 4) Georgia
5) Latvia

33. Who became the first Sri Lankan cricketer to be inducted into ICC's Hall of fame in June 2017?
1) Sanath Jayasuriya
2) Kumar Sangakkara
3) Muttiah Muralitharan
4) Mahela Jayawardene
5) Aravinda de Silva

34. Who won the Korchnoi Zurich chess challenge title in April 2017?
1) Viswanathan Anand
2) Magnus Carlsen
3) Vladimir Kramnik
4) Hikaru Nakamura
5) None of these

35. Nour El Sherbini successfully defended her world squash title in April 2017. She belongs to:
1) Iran 2) Turkey
3) Egypt 4) Indonesia
5) Brunei

36. Who is the author of the book "Fedegraphica: A Graphic Biography of the Genius of Roger Federer"?
1) Mark Hodgkinson
2) William Skidelsky
3) David Foster Wallace
4) Chris Bowers
5) Brad Gilbert

37. Who among the following has created an app named "100 MB"?
1) Sania Mirza
2) Sachin Tendulkar
3) P.V. Sindhu 4) P. Gopichand
5) Leander Paes

38. Who won his first ever Malaysia Open badminton title in April 2017?
1) Lin Dan 2) Lee Chong Wei
3) Chen Hung-ling
4) Kidambi Srikanth
5) None of these

39. Who won the Malaysia Open badminton women's single title in April 2017?
1) P.V. Sindhu
2) Carolina Marin
3) Tai Tzu Ying
4) Jinhua Tang
5) None of these

40. Who won the Formula One Chinese Grand Prix title in April 2017?
1) Lewis Hamilton
2) Sebastian Vettel
3) Max Verstappen
4) Daniel Ricciardo
5) Felipe Massa

KEY

1) 3	2) 2	3) 3	4) 4	5) 5
6) 3	7) 2	8) 4	9) 3	10) 4
11) 1	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 3	18) 4	19) 3	20) 2
21) 4	22) 2	23) 3	24) 4	25) 3
26) 3	27) 2	28) 4	29) 2	30) 3
31) 1	32) 2	33) 3	34) 4	35) 3
36) 1	37) 2	38) 1	39) 3	40) 1


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి.





కనుక్కోండి

కుట్టును కంటిన్యూ చెయ్యడానికి 1, 2, 3, 4, 5, 6 లలో ఏ ఊలు ఉపయోగించాలో కనుక్కోండి.



ఔనా

ఆస్ట్రేలియాలో ప్రజలకన్నా కంగారూలే ఎక్కువగా ఉన్నాయి



నాన్నా చెప్పవా?


శిలాజాలు ఎలా రూపొందుతాయి?

డైనోసారస్‌లు, జడల ఏనుగులు వంటి పలు జీవులు ప్రస్తుతం మన భూమి మీద బతికిలేవు. అయినా సరే వాటి గురించి మనం తెలుసుకోగలగడానికి శిలాజాలే ప్రధాన కారణం. పురాతన కాలంలో బతికిన జంతువుల, చెట్ల అవశేషా



లను, వాటి తాలూకు ముద్రలను, గుర్తులను, జాడలను, ఇంకా వాటి గురించి, వాటి జీవన విధానం గురించి తెలిపే ఇతర ఆధారాలను శిలాజాలు అంటారు. భూమి మీద ప్రతి ఖండం లోనూ మనకు శిలాజాలు లభిస్తాయి. అవి కొన్ని కోట్ల సంవత్సరాల కిందట రూపొందినవి మొదలుకొని, కొన్నివేల సంవత్సరాల కిందట రూపొందినవిదాకా ఉండవచ్చు. ఇంకా తక్కువ వయసువీ ఉండవచ్చు. కొన్ని కొన్ని సందర్భాలలో కొన్నిజీవుల శరీరాలు గాని, వాటి శరీర భాగాలుగాని బురద, ఇసుక, మట్టి, జిగురు, మంచు వంటి పదార్థాలలో కూరుకుపోతాయి. కాలం గడిచేకొద్దీ ఆ జీవి శరీరంపై ఆ పదార్థం తాలూకు మరిన్ని పొరలు ఏర్పడతాయి. ఓ పక్క ఈ పొరలు గట్టిపడి శిలగా రూపొందుతూ ఉంటే, మరోపక్క లోపల కూరుకుపోయిన జీవి శరీరంలో ఎన్నో మార్పులుచేర్పులు వస్తాయి. వాటి ఎముకల లోపలిభాగంలో పదార్థాలు క్రమక్రమంగా కరిగిపోయి, వాటిస్థానంలో (నీటి ద్వారా) ఇతర ఖనిజాలు వచ్చి చేరుతుంటాయి. ఏమైతేనేం చివరికి అచ్చం అసలు జీవి ఆకృతినే పోలి ఉండే ఓ పదార్థంలాంటి నిర్మాణం రూపొందుతుంది. దీనినే మనం శిలాజం అంటున్నాం. ఇదిమాకారంలో మాతృ జీవినే పోలి ఉన్నప్పటికీ రసాయనికంగా మాత్రం దాదాపుగా ఓ శిలలాగా ఉంటుంది. కొన్ని సందర్భాలలో జంతువుల పాదాలు, దంతాలు, గోళ్లు, వంటి వాటిముద్రలు కూడా శిలాజాలుగా రూపొందుతాయి. వీటిని అధ్యయనం చేయడం ద్వారా ఒకప్పుడు నివసించిన జీవుల గురించి ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చు.

కింద ఉన్న మష్రూమ్ బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి.



కనుక్కోండి జవాబు: 3


గుర్తించండి

కింద ఉన్న బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

raft
palm
jewel
shovel
ginger
oyster
necklace
elephant

d	q	s	m	l	a	p	w	z
e	r	h	z	i	r	l	t	s
c	i	o	l	c	e	j	n	w
a	t	v	e	o	g	s	a	o
l	f	e	w	t	n	h	h	i
k	a	l	e	n	i	z	p	q
c	r	l	j	s	g	b	e	y
e	o	y	s	t	e	r	l	z
n	f	p	e	c	n	f	e	c

ఏవి ఎన్ని? – లెక్కించండి



మీకు తెలుసా?


1867లో రష్యా నుంచి అలస్కాను అమెరికా 7.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది



అమెరికాలో పొగతాగే వారికన్నా వారిపక్కనున్న కారణంగా ఏటా మరణిస్తున్నవారి సంఖ్య 50,000



చుక్కలు కలపండి.. రంగులు వేయండి



గోల్ కొట్టిన విజయనగరం

–ముగిసిన రాష్ట్ర స్థాయి ఉమెన్ ఫుట్‌బాల్ పోటీలు



ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు షీల్డు అందిస్తున్న డీఎస్పీ

చీరాల రూరల్ : పంద్రాగస్టు పురస్కరించుకుని జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌అండ్‌ఆర్‌పీఎం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి ఉమెన్ ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించారు. విజయనగరం జిల్లా జట్టు ప్రథమ, చిత్తూరు ద్వితీయ, ప్రకాశం జట్టు తృతీయ స్థానాల్లో నిలిచాయి. పోటీల్లో గెలుపొందిన క్రీడా జట్లకు డీఎస్పీ డాక్టర్ ప్రేమ్‌కాజల్ కప్పులు, షీల్డులు, నగదు బహుమతులు అందించారు. జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ గొర్రెముచ్చు ప్రసన్నకుమార్ (చిన్ని) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉమెన్ ఫుట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ రాజేంద్ర, బీచ్ ఫుట్‌బాల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ అప్పారావు, రిటైర్డ్ డీఎస్‌డీఓ బెన్నిబాబు, పీఈటీలు సాల్మర్ రాజు, సుందరరామిరెడ్డిలు పోటీలను పర్యవేక్షించారు. జాతీయ క్రీడాకారుడు రత్నరాజు పాల్గొన్నారు.

సమస్య.. జటిలం!

- ఒంగోలు నగరంలో తీవ్రతరమైన నీటి సమస్య
- డెడ్ స్టోరేజీకి చేరుకున్న నీటి నిల్వలు
- రెండు ఎస్‌ఎస్ ట్యాంకుల్లో ఇదే పరిస్థితి
- సాగర్ జలాలు విడుదల కాకుంటే ఎలాగని సర్వత్రా ఆందోళన



రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు

ఒంగోలు అర్బన్: ఒంగోలు నగరంలో తాగు నీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చింది. గతంలో రోజు మార్చి రోజు తాగు నీరు సరఫరా అయ్యేది. కానీ మూడేళ్ల నుంచి రెండు రోజులకు ఒకసారి సరఫరా చేయడం మొదలైంది. ప్రస్తుతం 5 రోజులకు ఒకసారి నీటిని విడుదల చేస్తున్నారంటే నీటి ఇక్కట్లు ఎలా ఉన్నాయో అర్థం అవుతుంది. నగరంలోని రెండు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు డెడ్ స్టోరేజీకి చేరుకున్నాయి. 1వ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో డెడ్ స్టోరేజ్ లెవల్ 11మీటర్లు కాగా ప్రస్తుతం12.8మీటర్లకు పడిపోయింది. రెండో దానిలో డెడ్ స్టోరేజ్ లెవల్ 7మీటర్లు కాగా ప్రస్తుతం 7.23 మీటర్లకు నీటి మట్టం పడిపోయింది. ఇప్పటికే నగరపాలక సంస్థ 5 రోజులకోసారి నీటి సరఫరా చేస్తామని ప్రకటించింది. అయితే పలు ప్రాంతాల్లో 5 రోజులకు ఒకసారి కూడా సక్రమంగా సరఫరా జరగటంలేదు. మరికొన్ని ప్రాంతాల్లో బురద నీరు వస్తోంది. శివారు కాలనీల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఈ నెలలో సాగర్ జలాలు రాకుంటే నీటి సమస్య మరింత జటిలంగా మారక తప్పదు. గత ఏడాది గుండ్లకమ్మ నీటిని నగరానికి తరలించే చర్యల్లో భాగంగా త్రోవగుంట నుంచి ఒంగోలు వరకు పైపులైన్ కోసం రూ.2కోట్లు కేటాయించారు. అయినా ఫలితం కనిపించలేదు. స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో నగరానికి ప్రతిరోజూ తాగునీరు ఇస్తామని హామీ ఇచ్చారని.. ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారం చేపట్టి మూడేళ్లు అయినా నీటి సమస్య మాత్రం తీరలేదంటున్నారు.

ప్రభుత్వం దిగి వచ్చింది!



తవ్విన కుంటలను పూడ్చుతున్న పొక్లెయిన్లు



మాట్లాడుతున్న సీపీఎం నేత హనుమంతరావు తదితర నాయకులు

- దేవరపల్లిలో తవ్విన దళిత భూముల పూడ్చివేత ప్రారంభం
- హర్షం వ్యక్తం చేస్తున్న దళిత రైతులు
- బాధితులకు మద్దతుగా నిలిచిన వైఎస్సార్ సీపీ

పర్చూరు: దేవరపల్లి దళిత రైతుల నిరీక్షణ ఫలించింది. గత రెండు నెలలుగా తమ సాగు భూముల కోసం సమష్టిగా పోరాటం చేయడంతో ప్రభుత్వం దిగివచ్చింది. రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి నక్కా అనంద్‌బాబు దళిత వాడకు రెండుసార్లు చేరుకుని తవ్విన భూములను పూడ్చి వారికే అప్పగిస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో కుంటలను 5 పొక్లెయిన్ల సహాయంతో పూడ్చే కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నుంచి చేపట్టారు.

వైఎస్సార్ సీపీ.. సీపీఎం అండగా..

దళిత రైతులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేసింది. ఆ పార్టీ ఒంగోలు పార్లమెంటు సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు బాలినేని శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి గొట్టిపాటి భరత్ తదితర నాయకులు దళిత రైతులకు అండగా ఉండి సమస్యను కేంద్ర స్థాయికి తీసుకెళ్లారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ భూములను బాధితులకు అప్పగించింది. ఎంపీ వైవీ అయితే ఈ సమస్యను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కటారియా, మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ముందుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, వామపక్షాల నేతల అక్రమ అరెస్టులు, గృహ నిర్బంధాల వంటి సంఘటనలు జరిగాయి. అలాగే సీపీఎం, ప్రజా సంఘాలు ఆందోళన బాట పట్టాయి. కాగా దేవరపల్లి దళిత వాడలో రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామని మంత్రి నక్కా ఆనంద్‌బాబు హామీ ఇచ్చారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘనలు చోటుచేకుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

సమస్యలు అలాగే..


దేవరపల్లి దళితవాడలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పెంట్యాల హనుమంతరావు అన్నారు. శనివారం దేవరపల్లి గ్రామంలో కుంటలు పూడ్చివేత కార్యక్రమాన్ని పరిశీలించారు. యువకులు, మహిళలకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా టైలరింగ్, ఇతర ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. సీపీఎం నేత కె.ప్రభుదాసు, దళిత రైతులు ఆశీర్వాదం, రోశయ్య, ఆనంద రావు, ఏఎన్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు పి. ఆంజనేయప్రసాద్, నాయకులు కురాకుల ఇస్సాకు, జంగా ఏలియా, దారా సుబ్బారావు, జి. నాగేశ్వరరావు ఉన్నారు.

బౌలింగ్ సునామీ!

- ఒకే ఇన్నింగ్స్‌లో 8 వికెట్లు తీసిన ప్రకాశం బౌలర్ సునీల్
- కొనసాగుతున్న ప్రకాశం– కర్నూలు అండర్ 16 క్రికెట్ మ్యాచ్



బ్యాటింగ్ చేస్తున్న కర్నూలు జట్టు,



8 వికెట్లు తీసిన ప్రకాశం స్పిన్ బౌలర్ సునీల్

ఒంగోలు:

స్థానిక శర్మ కాలేజీ గ్రౌండులో జరుగుతున్న అండర్– 16 ప్రకాశం–కర్నూలు మధ్య మ్యాచ్‌లో ప్రకాశం జట్టు భారీ ఆధిక్యాన్ని కూడగట్టుకొంది. ప్రకాశం కెప్టన్ లేఖజ్‌రెడ్డి 126 పరుగులు చేసి మెరుపులు మెరిపించగా, బౌలింగ్‌లో ప్రకాశం ఎడమచేతి వాటం స్పిన్ బౌలర్ సునీల్ ఏకంగా 8 వికెట్లు పడగొట్టి కర్నూలు జట్టును కట్టడి చేశాడు. రెండోరోజైన శనివారం ప్రకాశం జట్టు 5 వికెట్ల నష్టానికి 168 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో మ్యాచ్‌ను ప్రారంభించింది. తొలిరోజు అజేయంగా 118 పరుగులతో కొనసాగుతున్న లేఖజ్‌రెడ్డి కేవలం మరో 8 పరుగులు మాత్రమే జతచేసి అవుటయ్యాడు. ఆ తరువాత కూడా వికెట్ల పతనం తప్పలేదు. 15 ఓవర్లపాటు బ్యాటింగ్ చేసి 29 పరుగులకు అయిదు వికెట్లను కోల్పోయింది. దీంతో ప్రకాశం జట్టు తొలి ఇన్నింగ్స్ 197 పరుగుల వద్ద ముగిసింది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన కర్నూలు జట్టును ఏదశలోను కోలుకోకుండా ప్రకాశం బౌలర్లు దెబ్బతీశారు. మదన్‌బాబు ఒక్కడే 25 పరుగులు చేశాడు. ప్రకాశం బౌలర్ సునీల్ 28 ఓవర్లపాటు బౌలింగ్ చేసి 16 మెయిడ్ ఇన్‌లతో కేవలం 30 పరుగులు ఇచ్చి 8 వికెట్లు తీసి చెలరేగాడు. మొత్తం 72 ఓవర్లపాటు బ్యాటింగ్ చేసి 103 పరుగుల వద్ద కర్నూలు జట్టు ఆలౌటైంది. దీంతో ప్రకాశం జట్టుకు తొలి ఇన్నింగ్స్‌లో 94 పరుగుల ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ప్రకాశం జట్టు ఆచితూచి ఆడడం ప్రారంభించింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 17 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 62 పరుగులు చేసింది. రోహిత్ 26 పరుగులు, సుమన్ తేజ 6 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ప్రకాశం జట్టు 156 పరుగుల ఆధిక్యంతో కొనసాగుతోంది. ఆదివారం మ్యాచ్‌కు చివరిరోజు కాగా కనీసం మరో 50 నుంచి 100 పరుగులు చేసి కర్నూలు జట్టును రెండో ఇన్నింగ్స్ ఆడించాలని ప్రకాశం జట్టు భావిస్తోంది.

విశాఖదే క్యారమ్స్ టీం చాంపియన్ షిప్

ఒంగోలు: రాష్ట్ర స్థాయి క్యారమ్స్ టీం చాంపియన్ షిప్‌ను శనివారం విశాఖపట్నం జిల్లా కైవసం చేసుకుంది. శనివారం సాయంత్రం వరకు జరిగిన పోటీల్లో పురుషుల టీం చాంపియన్ షిప్ విభాగంలో విశాఖ జిల్లా ప్రథమస్థానాన్ని, కృష్ణా జిల్లా జట్టు ద్వితీయ స్థానాన్ని, ప్రకాశం జిల్లా జట్టు తృతీయ స్థానాల్లో నిలిచాయి. మహిళల విభాగంలో టీం చాంపియన్‌షిప్‌లో కూడా విశాఖ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రకాశం జట్టు ద్వితీయ స్థానంలో, తూర్పుగోదావరి జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి. సింగిల్స్ పోటీలు ముగిసిన అనంతరం ఆదివారం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు కాకుల సుబ్బారావు, ఏపీ స్టేట్ క్యారమ్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ధీరజ్ సంపత్, ఉపాధ్యక్షుడు ఐ.కృష్ణారావు, శిరిగిరి శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షునిగా 'మేకల'



ఉపాధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా రుద్రపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న సీతారామిరెడ్డి

జె.పంగులూరు:

ఈ నెల 8వ తేదీన ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రుద్రపూర్ పట్టణంలో జరిగిన ఖోఖో ఫెరడేషన్ ఆఫ్ ఇండియా జనరల్ బాడీ ఎన్నికల్లో రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి.. జాతీయ ఖోఖో ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా జాతీయ ఖోఖో ఉపాధ్యక్షునిగా(వైస్ ప్రెసిడెంట్) ఇండియన్ ఖోఖో ఫెరడేషన్ ఎంపికవడం గమనార్హం. ఈ అవకాశం కల్పించిన ఫెరడేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ ఎంఎస్ త్యాగి, అధ్యక్షుడు సుదేష్ణ మిట్టల్, చైర్మన్ రాజీవ్ మెహతకు సీతారావిఎరెడ్డి కృతజ్ఞతలు తెలియచేశారు.

నేపథ్యం ఇదీ..

మేకల సీతారామిరెడ్డి గత 25 సంవత్సరాలుగా పంగులూరు మాగుంట సుబ్బరామిరెడ్డి మరియు బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా (కోచ్) పనిచేస్తున్నారు. ఈయన ఆధ్వర్యంలో ఇక్కడ రెండు సార్లు జాతీయ, 8 సార్లు రాష్ట్ర స్థాయిలో ఖోఖో పోటీలు నిర్వహించారు. 130 సార్లు ఖోఖో రాష్ట్ర జట్టుకు కోచింగ్ క్యాంప్ నిర్వహించారు. ప్రకాశం జిల్లా క్రీడా అభివృద్ధి సంస్థ ఉత్తమ ఖోఖో కోచ్‌గా అవార్డు ప్రకటించింది. రంగారెడ్డి, శ్రీకాకుళం, వరంగల్‌లో రాష్ట్ర ఉత్తమ్మ కోచ్‌గా అవార్డులు అందించారు. వందల మంది క్రీడాకారులను ఉత్తమ క్రీడా కారులుగా తయారు చేశారు. సుమారు 100 మందికి పైగానే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ఇద్దరు క్రీడా కారులు కూడా అంతర్జాతీయ ఖోఖో పోటీల్లో బంగారు పతకాలు సాధించారు. ప్రస్తుతం ఖోఖో రాష్ట్ర కార్యదర్శిగా గత నాలుగు సంవత్సరాలుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు ఖోఖో జాతీయ ఉపాధ్యక్షనిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం పంగులూరులో గ్రామస్తుల సహకారంతో ప్రైవేటు ఖోఖో అకాడమీ స్థాపించి క్రీడాకారులను తీర్చి దిద్దుతున్నారు. సీతారామిరెడ్డిని రాష్ట్ర ఖోఖో అధ్యక్షుడు టీఎస్ఆర్‌కే ప్రసాద్, చైర్మన్ డాక్టర్ బాచిన చెంచుగరటయ్య, రాష్ట్ర అసోసియేషన్ కార్యవర్గం, ప్రకాశం జిల్లా కార్యదర్శులు కె. భాస్కర్, బి. కాశీవిశ్వనాథరెడ్డి, ట్రెజరర్ కె. హనుమంత రావు, జిల్లా స్కూల్ గేమ్ సెక్రటరీలు భాస్కరావు, రామాంజనేయులు, ఉగ్రనరిసింహారెడ్డి, గ్రామస్తులు అభినందించారు.



సాయం చేస్తే చిక్కులుండవ్

రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు వైద్యసేవలు అందించేందుకు ఇప్పటి వరకు ప్రభుత్వ నిబంధనలు గుదిబండగా ఉండేవి. ఈ తలనొప్పి మాకెందుకులే అంటూ బాధితులను ఆదుకునేందుకు జనం కూడా వెనకడుగు వేసేవారు. తాజాగా ప్రమాద బాధితులకు సహాయం చేసేవారికి అనుకూలంగా సుప్రీంకోర్టు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇది ప్రమాద బాధితులకు సహాయం చేసే వారికి అండగా నిలుస్తుంది. వీరిని ఎలాంటి వేధింపులకు గురి చేసేందుకు వీలు లేదు. వీరి వివరాలు సైతం గోప్యంగా ఉంచుతారు.

- రోడ్డు ప్రమాద క్షతగాత్రులను ఆదుకుందాం
- వారికి సహాయం చేస్తే వేధింపులుండవు
- సుప్రీంకోర్టు సరికొత్త మార్గదర్శకాలు
- ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలల్లో తక్షణం అమలు
- నిరాకరించే వైద్యులపై చర్యలు

సాక్షి, ఒంగోలు :

ఒకటి కాదు.. రెండు కాదు.. రోజూ ఏదో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరగడం సర్వ సాధారణమయ్యాయి. ఈ నేపథ్యంలో క్షతగాత్రులకు వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వ నిబంధనలు ప్రతిబంధకంగా ఉన్నాయి. బాధితుల అత్యవసర పరిస్థితి చూసి ఎవరైనా స్పందించి ఆస్పత్రిలో చేర్చినా, వారిని పోలీసులు విచారణ పేరుతో వేధింపులు ఎక్కువగా ఉండేవి. వివరాలు సేకరించేందుకు గంటల తరబడి నిలిపే సేవారు. ఇది చాలదన్నట్లు కేసులంటూ కోర్టుల చుట్టూ తిప్పేవారు. ఫలితంగా ఈ నిబంధనల తలనొప్పి తమకెందుకని జనం వెనకడుగు వేసేవారు. అందుకే రక్షించడానికి అవకాశం ఉన్నా కూడా ఎవరూ బాధ్యత తీసుకునేందుకు సిద్ధపడేవారు కాదు.

గెజిట్ నోటిఫికేషన్ ఏం చెప్పింది?

రోడ్డుప్రమాదంలో బాధితులకు తక్షణ సాయం అందించేందుకు వారికి సమీపంలోని ఆస్పత్రికి తరలించేవారికి ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రప్రభుత్వం సరికొత్త నిబంధనలతో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశ రాజధాని ఢిల్లీకి చెందిన సేవ్ లైవ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ప్రమాద బాధితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ప్రమాద బాధితులకు, సాయం చేసేవారికి అనుకూలంగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ప్రకారం ప్రమాద బాధితులకు సాయం చేసేవారు తమ వివరాలను చెప్పక పోయినా.. వారు తీసుకొచ్చిన క్షతగాత్రులను ఆస్పత్రిలో చేర్చుకోవాల్సిందే. వారు తమ వివరాలను వెల్లడించి స్వచ్ఛందంగా కోర్టుకు వచ్చి సాక్ష్యం చెబుతామంటేనే పోలీసులు వారి వివరాలు నమోదు చేసు కోవాలి. లేని పక్షంలో క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రిలో చేర్పించి రక్షకులు వెళ్లిపోవచ్చు.



గెజిట్ నిబంధనలు

పేరు చెప్పాల్సిన అవసరం లేదు. రోడ్డు ప్రమాద బాధితులను సమీపంలోని ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తీసుకుని రావచ్చు. అతన్ని వైద్యుల పర్యవేక్షణలో ఉంచి వెంటనే వెళ్లిపోవచ్చు. తమ వివరాలు, చిరునామా చెప్పి అక్కడ నుంచి వెళ్లిపోవచ్చు. అంతకు మించి ఆస్పత్రి సిబ్బంది రక్షించిన వ్యక్తిని వివరాలేమీ అడగరు. ఉండమనిచెప్పరు. సాయం చేసిన వారి వివరాలను ఎట్టిపరిస్థితుల్లో ఇతరులకు వెల్లడించకూడదు. ఇలా చేస్తే వారిపై చర్యలు తీసుకుంటారు.

ఒక్కసారే కోర్టుకు..

ఎవరైనా రోడ్డు ప్రమాదానికి ప్రత్యక్ష సాక్షి అయితే కేసు దర్యాప్తులో భాగంగా తన వివరాలను పోలీసులకు అందజేయవచ్చు. వీరు కేసు విచారణలో భాగంగా సాక్ష్యం చెప్పేందుకు ఒక్కసారి కోర్టుకు హాజరు కావాల్సి ఉంటుంది. అతన్ని విచారణ పేరిట వేధింపులకు గురిచేయకూడదు. ఎప్పుడు రావాలో సదరు సాక్షికి తెలియజేయాలి. తరువాత అతన్ని కోర్టుకు పిలువకూడదు.

విలువైన కాలం

రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వెంటనే సహాయం చేసేవారు చాలా అరుదు. ఇందుకు నిబంధనలు కూడా ఒక కారణమవుతున్నాయి. రోడ్డుప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను కాపాడడానికి ప్రతిక్షణం అమూల్యమైందే. ఈ క్షణాలను గోల్డెన్ అవర్స్‌గా పిలుస్తారు. క్లిష్టపరిస్థితుల్లో సాయం చేయాలని మనసు ఉన్నా కేసుల భయంతో ఎవరూ ముందుకు రాకపోవచ్చు. అందుకే బాధితులను ఎవరైనా ఆస్పత్రికి తరలించేలా సుప్రీంకోర్టు మార్గదర్శకాలు విడుదల చేసింది. బాధితులను ఆస్పత్రిలో చేర్పించిన వారిపై కొత్త గెజిట్ ప్రకారం సివిల్, క్రిమినల్ కేసులు పెట్టేందుకు అవకాశం లేదు.



క్షతగాత్రులకు సత్వరమే వైద్యం

ప్రమాద బాధితులకు తక్షణమే చికిత్స అందించాలి. ఏ వైద్యుడైనా, ఏ కారణం లేకుండా చికిత్స చేసేందుకు నిరాకరిస్తే అతనిపై ఇండియన్ మెడికల్ కౌన్సిల్ నిబంధనల మేరకు క్రమశిక్షణా చర్యలు తీసుకోవచ్చు. ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రి ఈ నిబంధనలు తక్షణమే అమలు చేయాలి.


పర్సనల్ టచ్

రావినూతల గ్రామ వ్యూ



మా ఊరే బృందావనం

ఆకు రౌడీగా.. విలన్‌గా.. గూండాగా.. తండ్రిగా.. స్నేహితుడిగా.. ఇలా వెండితెరపై విలక్షణ పాత్రలు పోషించి సినీ అభిమానులను మెప్పించారు ప్రముఖ నటుడు గిరిబాబు. మూడు సినిమాలకు నిర్మాతగా వ్యవహరించిన ఆయన.. మెగాఫోన్ చేతపట్టి మరో మూడు సినిమాలకు దర్శకత్వం వహించారు. వందల సినిమాల్లో తన నటనా ప్రతిభతో ప్రేక్షకులను అలరించిన గిరిబాబు సొంతూరు కొరిశపాడు మండలం రావినూతల. అసలు పేరు యర్రా శేషగిరిరావు. వెండితెరపై ఓ వెలుగు వెలిగిన గిరిబాబు.. 'మా ఊరే నాకు బృందావనం' అంటున్నారు. తన చిన్ననాటి సంగతులు, మధుర స్మృతులను 'సాక్షి'తో పంచుకున్నారు. – అద్దంకి



- పల్లెటూరిలో పుట్టడం నా అదృష్టం
- ఇప్పటికీ జొన్న సంగటి, చింతకాయ పచ్చడి తింటా
- కోతికొమ్మచ్చి, బెచ్చాలాట ఆడే ఆ రోజులే వేరు
- 'సాక్షి'తో సినీ నటుడు గిరిబాబు

మా ఊరు రావినూతల జిల్లాలో ఒక ఆదర్శ గ్రామంగా పేరుగాంచింది. నా బాల్యం నుంచి 29వ ఏట వరకు ఊర్లోనే ఉన్నా. ఆ తర్వాత సినిమాల్లో అవకాశం రావడంతో మద్రాసు వెళ్లా. ఎందరో గొప్ప గొప్ప నటులతో నటించా. అదంతా మీకు తెలిసిందే. ఎంత పెద్ద నగరాల్లో ఉన్నా.. నాకు, నా కుటుంబ సభ్యులకు స్వగ్రామంపై మమకారం ఎక్కువ. వీలుదొరికినప్పుడల్లా ఊరికి వచ్చి స్నేహితులతో, బంధువులతో గడుపుతా. రాజకీయం, సినీ రంగం ఒక తాను ముక్కలే. ఈ రెండు రంగాల్లో ఎప్పుడూ స్వార్థంతో పరుగులు తీయడమే సరిపోతుంది. నిజమైన బంధాలు అక్కడ ఉండవు. అక్కడన్నీ నాటకాలే. నిజమైన బంధాన్ని పంచే స్నేహితులు, ఆత్మీయుల కోసం సొంత ఊరు వచ్చి అనుభూతులు మూటగట్టుకుని వెళ్తుంటా. గ్రామంలో ఎవరింట శుభకార్యం జరిగినా పిలుస్తారు, అందరిళ్లకూ వెళ్తా. అదే వారికీ నాకు ఉన్న అనుబంధం. నాకు జన్మనిచ్చిన భూమి మీద ప్రేమ ఎక్కువ. గ్రామస్తులందరి సహకారంతో మౌలిక వసతులు ఏర్పాటు చేసుకున్నాం. అందరూ వేసవి సెలవులకు బృందావనం, ఊటీ, కొడైకెనాల్ వెళ్తుంటారు. మాకు మాత్రం మా సొంతూరే బృందావనం, ఊటీ, కొడైకెనాల్. ఏటా 20 రోజులపాటు కుటుంబ సమేతంగా ఊరికి వచ్చి ఉంటా. గతంలో అయితే మే నెల నుంచి జూన్ 10వ తేదీ వరకు ఇక్కడే ఉండేవాణ్ని. నా జీవితంలో సినిమా అవకాశం దక్కడం, చిత్ర పరిశ్రమలో నిరంతరం అవకాశాలు రావడం ఎప్పటికీ మరిచిపోలేను. మా అమ్మ, నా భార్య మరణం నా జీవితంలో విషాదకర సంఘటనలు.

అక్కడన్నీ నాటకాలే.. అందుకే ఊరికొస్తా

సంగటి, చింతకాయ పచ్చడి.. ఆ రుచే వేరు

అప్పట్లో వరి అన్నం లేదు. రాత్రి సమయంలో వరిగ అన్నం, పప్పుచారు, ఉదయం జొన్న సంగటి, సజ్జ సంగటి తినేవాళ్లం. సంగటి, చింతకాయ పచ్చడి తింటే ఆ రుచే వేరు. పండుగలకు సోమి బువ్వ, ఆబువ్వ(వరి అన్నం) వండేవాళ్లు. నేను ఇప్పటికీ మా ఇంట్లో జొన్న సంగటి, చింతకాయ పచ్చడి తింటాం. మా ఊరిలో వండే పకోడీలు, అరిసెలు, గారెలు, పులి బొంగరాలు అంటే ఎంతో ఇష్టం. ఏటా 40 కేజీల చింత తొక్కు పెట్టించి హైదరాబాద్ తీసుకెళ్తా. చింతకాయ తొక్కు కోసం నా సహ నటులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తుంటారు. అందరికీ పెడతాం.



స్వగ్రామంలో గిరిబాబు ఇల్లు

అప్పడీ హోటళ్లు, టిఫిన్లు లేవు

మా ఊరికి వస్తే చాలు.. బాల్యం, అప్పుడు ఆడుకున్న ఆటలు, స్నేహితులతో చేసిన అల్లరి అన్నీ గుర్తొస్తాయి. పల్లెటూరులో పుట్టడం నా అదృష్టం. పల్లెటూరి వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. మిత్రులతో కలిసి కోతికొమ్మచ్చి, బెచ్చాల ఆట, బొంగరాలాట ఆడుకునేవాణ్ని. నాటి సంగతులను ఇప్పటికీ గుర్తు తెచ్చుకుంటూ ఉంటా. పట్టణంలో పెరిగిన వారికన్నా గ్రామాల్లో పెరిగిన వారు చాలా అదృష్ణవంతులు. దాదాపు ఏ వస్తువూ కొనుక్కునే పనిలేదు. బడి సెలవు రోజుల్లో పొలాలకు వెళ్లి తాటిచెట్లు ఎక్కి కాయలు కోసి తినేవాళ్లం. జెముడు కాయలు(నాగజెముడు కాయలు) భలే ఉండేవి. బాల్యం అంతా సరదా సరదాగా ఉండేది. అప్పుడీ హోటళ్లు, టిఫిన్లు లేవు. కలుషితం కాని, ప్రకృతి ప్రసాదించిన రకరకాల పళ్లను హాయిగా తినేవాళ్లం. నా చిన్న తనంలో పెళ్లిళ్లు ఐదు రోజులు జరిగేవి. పెళ్లి రోజుల్లో చేసే పనులకు ఒక అర్థం ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది.

డిటెక్టివ్ నవలలు చదివేవాడిని..

ఖాళీ సమయాల్లో టీవీలో పాత సినిమాలు చూస్తుంటా. పుస్తకాలు, పేపర్లు చదువుతా. విశ్వనాథ సత్యనారాయణ అంటే చాలా ఇష్టం. ఆయన రాసిన సాహిత్యం నవలలు ఇష్టంగా చదువుతా. అప్పట్లో డిటెక్టివ్ నవలలు బాగా చదివేవాడిని. రామాయణ, మహాభారత, భాగవతాలు, చరిత్ర, పురాణాలు అంటే ఇష్టం. బీరువా నిండా పుస్తకాలున్నాయి. వెండి తెరపై దాదాపు అన్ని పాత్రల్లో నటించా.



రావినూతలలో కళాప్రాంగణం